ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఆదివారం 12 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 20 | Sunday 12 April 2026 | Vol.No 28 Issue No .20 | హైదరాబాద్ | Hyderabad | ⇨ పేజీలు: 12+12 | ⇨ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in


తెలుగు దిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

## దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్రం వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి



హైదరాబాద్,ఏప్రిల్11 : కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు. కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే .

మిగతా 2లో..

## బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

- అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు
- బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ



కోల్‌కతా,ఏప్రిల్11 : పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి

మిగతా 2లో..



## పూలే జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

న్యూఢిల్లీ,ఏప్రిల్11 :మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీలోని నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమహనీయుడి ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎంపీ మల్లు రవి కూడా నివాళులు అర్పించారు.

## వర్ణవివక్షకు వ్యతిరకంగా పోరాడిన మహానుభావుడు

### పూలే జయంతి సందర్భంగా కెసిఆర్ ఘన నివాళి

హైదరాబాద్,ఏప్రిల్11 : వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన

మిగతా 2లో..

## ఎన్నికల కమిషన్‌తో బిజెపి కుమ్మక్కు

- తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసే యత్నం
- ఎన్నికల ప్రచారసభలో మమతా బెనర్జీ విమర్శలు



కోల్‌కతా,ఏప్రిల్11 : ఎన్నికల కమిషన్‌తో బీజేపీ కుమ్మక్కై భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు ప్రయత్నించినట్లు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

మిగతా 2లో..

## పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

- అవినీతిపై ఆధారాలు ఉంటే చూపాలి
- సెల్‌ఫోన్ కొనుగోళ్లపై విమర్శలు తగవు
- మంత్రి సీతక్క మరోమారు గట్టిగా జవాబు



ములుగు,ఏప్రిల్11 :మేడారం సమ్మక్క- సారక్క అమ్మవార్ల గద్దెల పునర్నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్దదెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు. శనివారం ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. నాపై తప్పుడు ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చుచేశారని, తనపై తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను ప్రలోభాలకు గురిచేశారని.. అయినా తాను వారికి

మిగతా 2లో..

## బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

- కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



ములుగు,ఏప్రిల్11 : కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు.

మిగతా 2లో..

## హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

### కాల్పుల విరమణ తరవాత ఇదే తొలి ప్రయాణం



మిగతా 2లో..

## చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

- మరోమారు హెచ్చరించిన ట్రంప్



న్యూయార్క్,ఏప్రిల్11 : ఇరాన్, అమెరికా దేశాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్న వేళ శనివారం పాకిస్థాన్‌లో రెండు

మిగతా 2లో..

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

- సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన
- సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్ధిపేట,ఏప్రిల్11 : పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్ధిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్ధిపేట వ్యవసాయ మార్కెట్

మిగతా 2లో..

## ఎప్పుడు ఎన్నికలొచ్చినా..అవి కెసిఆర్ ఎన్నికలే

- కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు
- అనేక హామీలతో డబ్బా కొట్టిన రేవంత్
- నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం
- ఇబ్రహింపట్నం కార్యకార్యర్తల భేటీలో కెటిఆర్



హైదరాబాద్,ఏప్రిల్11 : ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మిగతా 2లో..



## పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

- విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం
- అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ
- కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన

హైదరాబాద్,ఏప్రిల్11 : ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు.

మిగతా 2లో..

## జ్యోతిరావు పూలే జయంతి

### ఘనంగా నివాళి అర్పించిన చంద్రబాబు, మంత్రులు



అమరావతి,ఏప్రిల్11 :మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆ మహానుభావుడికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఘన నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం

మిగతా 2లో..

## క్లీన్ పాలిటిక్స్..పాజిటివ్ ఓటింగ్

- ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగాలి
- ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయాలి
- కార్యకర్తల కోసం ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్'
- శిక్షణా తరగతుల్లో టిడిపి అధినేత చంద్రబాబు



అమరావతి,ఏప్రిల్11 : పాజిటివ్ ఓటు పెరగాలని, క్లీన్ పాలిటిక్స్ మన లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. పార్టీ సీనియర్ నేతలతో నేతలు, కార్యకర్తలకు టీడీపీ అధినాయకత్వం శిక్షణ ఇప్పిస్తోంది. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కాఫీ తాగుతూ తన అభిప్రాయాలను సీఎం పంచుకున్నారు. రాజకీయాల్లో, పరిపాలనలో గత పరిణామాలు, ప్రస్తుత సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలను కార్యకర్తలకు వివరించారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాల అమలుపైనా నేతలు, కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేశారు. జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందని

మిగతా 2లో..




## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

- అధికారికంగా ప్రకటించిన బోర్డు

హైదరాబాద్,ఏప్రిల్11 : తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే

మిగతా 2లో..

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్లను ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందన్ని,+ర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

న్యూఢిల్లీ,ఏప్రిల్11 : యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఎల్‌పీజీతో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో, మార్చి నుంచి ఇప్పటివరకూ హోర్ముజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య 9కి చేరింది. అంతేకాకుండా, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో హోర్ముజ్‌ను దాటనున్నట్టు తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నానికి జగ్ విక్రమ్ నౌక హోర్ముజ్‌కు తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది. గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచీ అనేక నౌకలు హోర్ముజ్‌కు పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో నిలిచిపోయాయి. జగ్ విక్రమ్‌తో పోలిస్తే రెండింతల సామర్థ్యం ఉన్న గ్యాస్ క్యారియర్లు కూడా వీటిల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లోని భారత నౌకల్లో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ క్యారియర్, ఒక కెమికల్ ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటెయినర్ ట్యాంకర్లు, రెండు బల్క్ క్యారియర్లు ఉన్నాయి. వీటితో పాటు కొన్ని ట్యాంకర్లకు మరమ్మతులు జరుగుతున్నట్టు సమాచారం.

## బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, మహిళలపై హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

దేశాల మధ్య చర్చలకు దిగారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేరెడ్ కుష్నర్‌లు ఇప్పటికే పాకిస్థాన్ చేరుకున్నారు. ఇరాన్ ప్రతినిధులు కూడా ఇస్లామాబాద్ వచ్చేశారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలు ఇస్తాయన్న దానిపై యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇరాన్‌తో అమెరికా చర్చలు జరపనున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ జలమార్గాలను బ్లాక్ చేయడం తప్పు.. ఇరాన్ దగ్గర మరో అస్త్రం లేదని అన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నది తమ డిమాండ్ అని తేల్చి చెప్పారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని అన్నారు. అత్యుత్తమ ఆయుధాలతో సైన్యం ఇరాన్‌పై దాడి చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇరాన్ బలగాలు సైనికంగా ఓడిపోయాయని అన్నారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ర్చల ఫలితంతో సంబంధం లేకుండా.. హోర్ముజ్ జలసంధి దానంతట అదే తెరుచుకుంటుందని, త్వరలోనే హోర్ముజ్ జలసంధి తెరుచుకునేలా చేస్తామని అన్నారు. కాగా, ఇరాన్‌తో చర్చల నేపథ్యంలో ట్రంప్ తన సొంత సోషల్ మీడియాప్లాట్ ఫామ్ ది ట్రూత్‌లో ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరుస పోస్టులు పెడుతున్నారు. శుక్రవారం పెట్టిన ఓ పోస్టులో.. 'ఇరాన్ యుద్ధం చేసే దానికంటే.. ఫేక్ న్యూస్ మీడియాను, పబ్లిక్ రిలేషన్స్‌ను హ్యాండిల్ చేయటంలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## క్లీన్ పాలిటిక్స్..పాజిటివ్ ఓటింగ్

సీఎం స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఇ3 కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించారు. 'క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం... క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం... క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని... పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి... గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేశారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఇ3 ప్రొగ్రాం తీసుకొస్తామని చెప్పారు. నీతి, నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్' కార్యక్రమం చేపడతామన్నారు. 'నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదే విధంగా ఆలోచన చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా, దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

## ఎన్నికల కమిషన్‌తో బిజెపి కుమ్మక్కు

చెప్పారు. పశ్చిమ మేదినిపూర్ జిల్లాలోని కేషియారిలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, తనపై తప్పుడు కేసులు బనాయించడం ద్వారా భవనాపూర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని చెల్లకుండా చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందని అన్నారు. అయితే ఆ పార్టీ గేమ్ ప్లాన్‌ను టీఎంసీ కార్యకర్తలు, ప్రజలు భగ్నం చేశారని తెలిపారు. భవనాపూర్‌లో మమతా బెనర్జీపై బీజేపీ అభ్యర్థిగా సువేందు అధికారి పోటీలో ఉన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమయంలో 90 లక్షల మంది పేర్లను బీజేపీ బలవంతంగా తొలగించిందని మమతా బెనర్జీ ఈ సందర్భంగా ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు గెలవలేక తప్పుడు మార్గాల ద్వారా ఓట్లను రాబట్టుకునేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఆ కారణంగానే లక్షలాది ఓటర్లను వాళ్లు తొలగించారని, ఫలితాలు తమకు అనుకూలంగా ఉండేలా ఈవీఎంల ట్యాంపరింగ్ చేసే ఆలోచనలో కూడా ఉన్నారని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. తొలగించిన 90 లక్షల మంది ఓటర్లలో 60 లక్షల మంది హిందువులు, 30 లక్షల మంది ముస్లింలు ఉన్నారు. బెంగాలీ మాట్లాడినంత మాత్రమే మనం భారతీయులం కాదా? నిరంతరం పౌరసత్వం నిరూపించుకోవాలా?' అని మమతా బెనర్జీ ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామంటూ బీజేపీ ఎన్నికల హామీపై మాట్లాడుతూ, ఈ చర్యను వెనుకబడిన వర్గాలపై నేరుగా దాడి చేసేందుకు, ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కొల్లగొట్టేందుకు జరుపుతున్న దాడిగా ఆమె పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో యూసీసీని అమలు చేసేది లేదన్నారు. రాష్ట్రంలో వరుసగా నాలుగోసారి అధికారంలోకి వచ్చి.. ఢిల్లీలో బీజేపీకి ఉద్వాసన పలుకుతామని, ఆ వెంటనే యూసీసీని రద్దు చేస్తామని మమత స్పష్టం చేశారు.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళు తున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ిుయోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్ధాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో 15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు

# ఎప్పుడు ఎన్నికలొచ్చినా..అవి కెసిఆర్ ఎన్నికలే

స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మిదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి

అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు అని సీఎం చంద్రబాబు అన్నారు. సామాజిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని మంత్రి లోకేశ్ కొనియాడారు. ఆ మహాత్ముని జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోందంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి పోస్టు చేశారు.'మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశాబ్ది జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. సామాజిక విప్లవ పితామహుడు పూలే. కుల వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు మనకు ఎప్పటికీ ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో నడవడం మన సామాజిక బాధ్యత. 'విద్య లేనివాడు వివేకం కోల్పోతాడు, వివేకం లేనివాడు నైతికత కోల్పోతాడు, నైతికత లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడు' అని ఆయన చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి' అని సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. దళితుల అభ్యున్నతి, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన జీవితాంతం కృషిచేశారు. విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేశారు. ఆయన జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. సామాజిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దాం' అంటూ మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని మంత్రి సవిత అన్నారు. మహిళా విద్య, దళిత, బడుగు వర్గాల హక్కులకు, కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. జ్యోతిరావు పూలే లక్ష్య సాధనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

# వర్ణవివక్షకు వ్యతిరకంగా పోరాడిన మహానుభావుడు

భారతదేశ సామాజిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన మార్గదర్శి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన జాతికి చేసిన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. భారత సమాజంలో వర్ణ, కుల లింగ వివక్షతను రూపుమాపి, సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా పూలే అని కొనియాడారు. సబ్బండ వర్ణాలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని చెప్పిన జ్యోతిరావు పూలే ఆశయాలు ఎల్లకాలం ఆచరణీయమైనవని కేసీఆర్ తెలిపారు. తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పించి మరీ, చదువు నిరాకరించబడిన భారత మహిళకు విద్య నేర్పాలనే ధృఢ సంకల్పాన్ని అనేక కష్ట నష్టాల నడుమ అమలు చేసిన, మహిళాభ్యుదయ మార్గదర్శి మహాత్మా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలను నిజం చేస్తూ, తన పదేండ్ల ప్రగతి పాలనలో, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అమలు చేసి ఫలితాలను సాధించిన పలు రకాల పథకాలను కార్యాచరణను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. సాగునీరు, విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేసి వ్యవసాయ రంగాన్ని పటిష్టపరిచామని తెలిపారు. పలు వృత్తికులాలను ప్రోత్సహిస్తూ గొర్రెల పెంపకం, చేపల పంపిణీ, నేతన్నకు చేయూత వంటి పథకాలను అమలు చేయడం ద్వారా నూటికి తొంభైశాతంగా ఉన్న దళిత బహుజన కులాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని తెలిపారు. తద్వారా, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం జరిగిందని అన్నారు. ఆసరా ఫించన్లు, బీసీ బంధు వంటి బహుజన సంక్షేమ పథకాల అమలు ద్వారా, వెనకబడి ఉన్న సబ్బండ కులాలను ఆర్థికంగా అభివృద్ధి చేసామన్నారు. బీసీ కులాల విద్యకోసం ప్రత్యేక రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి వారికి అంతర్జాతీయ స్థాయి విద్యనందించినామని కేసీఆర్ తెలిపారు. బీసీ బిడ్డల భవిష్యత్తు తరాల ప్రయోజనాలను నెరవేర్చేందుకు రాష్ట్ర రాజధాని నగరం హైద్రాబాద్ లో ఆత్మగౌరవ భవన నిర్మాణాల కోసం, అత్యంత విలువైన స్థలాలను, నిర్మాణ నిధులను,బీసీ కుల సంఘాలకు కేటాయించినామని తెలిపారు. బీసీ కులాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు పూలే ఆశయాలకు అనుగుణంగా తాము గత ప్రభుత్వంలో అమలులోకి తెచ్చిన ప్రగతి కార్యాచరణను చిత్తశుద్ధితో కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తద్వారా మాత్రమే మహాత్మాపూలేకు మనం ఘన నివాళి అర్పించిన వారమవుతామని కేసీఆర్ స్పష్టం చేశారు.

## పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగిస్తోందని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించకపోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు. పూలే దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుందని అన్నారు. సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జా&ఝనాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్వాతంత్యం÷-ర రాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కీర్తించారు.

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్ అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

## పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

లొంగలేదని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందని... అవినీతి సీతక్క అంటున్నారని.. జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. తానెక్కడా అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు. ఇష్టానుసారంగా ఆరోపణలు చేసే ప్రతిపక్షాలకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోం.. చట్టపరమైన చర్యలు తప్పవు. దమ్ముంటే మీ ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ విసిరారు. ములుగులో పోషణ పక్వాడ సందడి కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీల పరిస్థితి అత్యంత దయనీయమన్నారు సీతక్క. కరెంటు లేదు, తాగునీరు లేదు, కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,500 అంగన్‌వాడీలకు భవనాలే లేకపోయినా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మార్పు మొదలైందదన్నారు. ఇప్పటికే రెండు వేల కొత్త అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. కేవలం పౌష్టికాహారం అందించడమే కాదు.. అంగన్‌వాడీలను సకల సౌకర్యాలతో 'ప్రీ-ప్రైమరీ స్కూల్స్'గా తీర్చిదిద్దుతుంటే.. అది ఓర్వలేక కొన్ని పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు సీతక్క. ఇక సెల్ ఫోన్ల కొనుగోలుపై క్లారిటీ ఇస్తూ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఐదుగురు నిపుణులైన అధికారుల కమిటీ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా టెండర్లు నిర్వహించామని స్పష్టం చేశారు. విమర్శలు పక్కన పెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని సీతక్క చెప్పారు.

# వెంకీ యాదవ్ కు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు

## కాంగ్రెస్ పార్టీ నమ్మకాన్ని గెలిచిన ధీరుడు.మన వెంకీ యాదవ్



భూపాలపల్లి జిల్లా 11 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతన బాధ్యతను స్వీకరించి.ప్రజా గొంతుకై ముందుకు సాగాలని యువతకు స్ఫూర్తి నిలిచాడు, పార్టీని మరింత బలోపేతం చేస్తానని గా వెంకీ యాదవ్ నాయకత్వం లో భూపాలపల్లి గడ్డపై మల్లి కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించి ప్రజల కష్టాలను తీర్చే నాయకుడిగా ఎదుగుతా అన్నాడు. భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభినందించారు.

# ప్రజా ప్రభుత్వం లో నెరవేరిన సొంత ఇంటి కల

కల్లూరు,ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర)మండల పరిధిలో పేరువంచ గ్రామం లో కిసర అనిత సత్యనారాయణ రెడ్డి నూతన ఇందిరమ్ గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కిసర రవీందర్ రెడ్డి.పేదవారి సొతం ఇంటి కల సాకారానికి సహకారం అందించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్ర మార్కరెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ లకు అయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం గ్రామ పంచాయితీ కి మొదటి విడత గా మంజూరు చేసిన ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేస్తున్న లబ్ధిదారులు కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వివిధ నిర్మాణ దశలో ఉన్న వారు కూడా త్వరగా పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశ పండుగలు చేసుకోవాలని చూచించారు.ప్రజా పాలనా లో ప్రతి పేదవాని ఆత్మగౌరవ ప్రతీక సాకారం దిశగా ఇండ్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. లబ్ధిదారులు ఇండ్లు పూర్తి చేసుకుంటున్న వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి,కోట్లకుపైగా ఆర్థిక సహాయం జమ చేసి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నది. పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాల వేడుకలు సాగుతున్నాయి. సొంత ఇల్లు నిర్మించుకోవాలని ప్రతి ఒక్కరి చిరకాల స్వప్నం. ఆ కల సాకారానికి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసింది. ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడుతల్లో అందజేస్తుంది. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత నాకు ఇందిరమ్మ ఇల్లు





మంజూరు చేశారు. నా ఇల్లు పూర్తి అయింది. ఎంతో సంతోషంగా ఉంది. సొతం ఇంటి కల సాకారానికి సహకారం అందించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్ర మార్కరెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్, గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పొనగండ్ల టిఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడిగా గంధం బిక్షపతి ఎన్నిక



భూపాలపల్లి జిల్లా రేగొండ 11 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఏర్పాటులో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గరేగొండ మండలం లోని పొనగాండ్ల దీశా గ్రామ కమిటీ అధ్యక్షులు గా గదం బిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మరియు ఉపాధ్యక్షులు గా గుర్రం కుమారస్వామి ని ఎన్నుకోవడం జరిగింది.ప్రధాన కార్యదర్శి గా మద్దె సమ్మయ్య,కోశాధికారి గా ఎనమల్ల కుమారస్వామి, కార్యవర్గ సభ్యులుగా నాంపెల్లి తిరుపతి,ఎలాబాద్రి రమేష్, గుర్రం సాంబయ్య, నాంపెల్లి స్వామి,గదం స్వామి, కొప్పుల ఎల్లయ్య, యాట మల్లయ్య, యాపాశెట్టి రామయ్య, నంబూల కుమారస్వామి, ముఖ్య సలహాదారులుగా అయిత కిషోర్, యూత్ అధ్యక్షులు గా ఎలాబాద్రి సురేష్ యూత్ ఉపాధ్యక్షులు గా గదం శ్రీకాంత్ మరియు తదితర సభ్యులు పాల్గొన్నారు. భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకు ,మండల కమిటీ అధ్యక్షులు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో మండల ఉపాధ్యక్షులు గంపల లింగయ్య దీజ సేల్ అధ్యక్షులు బండి రమేష్ ,ముదిరాజ్ సంఘము జిల్లా మత్స కార్మిక శాఖ చైర్మన్ చేలుకల పాణి, పొనగాండ్ల మాజీ బిఉపసర్పంచ్ మద్దె కుమారస్వామి వీరి ఆధ్వర్యంలో పొనగాండ్ల బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ వేశారు.

# ప్రజా ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇళ్లు పేదవానీ కల సాకారం

## గృహ ప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి సుమంత్



జూలూరుపాడు ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర )జూలూరుపాడు మండలం, గుండెపుడి గ్రామం లో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు బానోత్ రాములు ఆహ్వానం మేరకు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమం లో సిపిఐ నాయకులతో కలిసి కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి సుమంత్ పాల్గొని రాములుకు శుభాకాంక్షలు తెలిపారు. గృహ ప్రవేశం సందర్భంగా లబ్ధిదారుడి కుటుంబసభ్యుల కళ్ళల్లో ఆనందం చూసి చాలా సంతోషం కలిగిందని సుమంత్ అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్,మాజీ సొసైటీ సభ్యులు కళ్యాణపు నరేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు యండపల్లి చిట్టిబాబు, సిపిఐ నాయకులు పొన్నేకంటి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు తూము కోటయ్య,బానోత్ లచ్చు రాములు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిని కులాల కోసం అలుపెరుగని పోరాట యోధుడు ఏప్రిల్ 11 రాష్ట్ర పిత మహాత్మా జ్యోతిరావు పూలే 200 జయంతి వేడుకలు జరుపుకోవడం అదృష్టం గా భావిస్తున్న

## జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోతు మంగీలాల్

జూలూరుపాడు ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర ) జూలూరుపాడు మండలం లో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఆదేశాలకు అనుగుణంగా జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ కమిటి నూతన క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసి కొన్ని అనివార్య కారణాలవల్ల ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ రాకపోవడం తో మండల అధ్యక్షుడు మాలోతు మంగీలాల్ నాయక్ క్యాంపు కార్యాలయాన్ని రిబ్బిన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండాల అన్నదే ఎమ్మెల్యే రామదాసు నాయక్ ఏకైక లక్ష్యం దాని కోసమే ప్రతి మండల కేంద్రంలో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు . మండల ప్రజలు తమ సమస్యలను ఇక నుంచి క్యాంప్ కార్యాలయం లో ఉన్న ఆఫీస్ ఇన్చార్జి ఇచ్చి తమ రోజువారి పనులను చూసుకోవచ్చు అన్న ఉద్దేశంతో నే ప్రారంభించినట్లు మండల కమిటీ తెలిపింది . కార్యాలయం ప్రారంభించిన మొదటి రోజు ఒక మహానీయుడు భారతదేశ మహాత్మ రాష్ట్ర పితా జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంపతగ్గ విషయంగా అభివర్ణించారు. విద్యావంతుల కు ప్రతి ఒక్కరికి జ్యోతిరామ్ పూలే త్యాగాలను గుర్తు పెట్టుకోవాలి అని ఆయన కోరారు.చిన్ననాటి నుండి చదువుపట్ల అమితమైన ఇష్టం చూపేవారు. ఏడేళ్ల వయసులో మరాఠా పాఠశాలలో చేరారు. ఇది సహించలేని కొన్ని కులాల వారు పూలే కుటుంభం పై దాడి చేశారు. శూద్రులు చదువుకుంటే ఎట్టి చాకిరి చేసేవాళ్లు లేకపోవడంతో కరవు కాటకాలు వస్తాయని, ఆధిపత్యం నశించి పోతుంది అని అగ్రకులాల వారు శూద్రులను పాఠశాలలో కి రాకుండా అడ్డుకునేవారు. వారి ఆగ్రహానికి గురి కావలిసి వస్తుందని భయపడిన పూలే తండ్రి






చదువుని మధ్యలో మాన్పించారు. అవి భాల్య వివాహపు రోజులు. పదమూడు సంవత్సరాల వయస్సులో పూలే సావిత్రి భాయి ని వివాహం చేసుకున్నారు. ఆ రోజుల్లో ఒక అధిపత్య కుల వివాహానికి పూలే వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న ఆరోజుల్లో పెద్ద కలకలం రేపింది. సమాజం లో అసమానతలకు కుల వ్యవస్థే మూలమనే సత్యాన్ని జ్యోతిరావు పూలే గ్రహించారు. ఈ అసమానతలకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, బలహీనవర్గాల వారిని చైతన్యం చేయుటకు పూలే సంకల్పించారు. పురుషుల తో సమానంగా మహిళలు కూడా విద్యావంతులు కావాలని పూలే పిలుపునిచ్చారు. పూణే నగరం లో పాఠశాలను నిర్మించారు. తానే స్వయంగా విద్యావతి గా చేసిన భార్య సావిత్రిభాయి ని ఆ పాఠశాలలో ఉపాధ్యాయరాలు గా నియమించారు. సావిత్రి భాయి పూలే దేశంలోనే మొట్టమొదటిమహిళలను విద్యా వంతులుగా చేసే కృషిలో ఘనమైన పురోగతిని సాదించారు. శూద్ర, కులాల మహిళలలో విద్య అభివృద్ధి సాదించినందుకు బ్రిటిష్ వలస పాలకులు పూలేని ఘనంగా సన్మానించారు.వ్యవసాయ దారుల కష్టాలను వివరిస్తూ "గులాంగిరి ; అనే పుస్తకాన్ని పూలే రచించారు. తృతీయ రత్న అనే నాటకాన్ని కూడా పూలే వ్రాశారు. ఐక్య మత్యము లేనందున శక్తి కుంటుపడుతుంది అని శక్తి లేకపోతే శూద్రులు అణిచివేత కు గురవుతున్నారని పూలే వివరించారు. సత్య ధర్మాన్ని పూలే ప్రచారం చేశారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే మరణించిన ఏడాదికి భారత రాజ్యంగ నిర్మాత డా. భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జన్మించారు. పూలే ఆశయ సాదనకు మరో మహాత్ముడు జన్మించినట్లయ్యింది. సమసమాజ స్థాపనకు, అనాగారిన వర్గలకోసం పాటుపడిన పూలే జన్మదిన్నాన్ని భారతీయులు అందరు గుర్తుంచు కోవాలిసిన అవసరం ఎంతైనా ఉన్నది. బడుగు, బలహీన వర్గాల ప్రజలకోసం, దళిత, గిరిజన జాతి సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన పూలే 1890 నవంబరు 28న కాలధర్మం చెందారు. దేశ, జాతి, ప్రజా స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన జ్యోతిరావు పూలేని మహారాష్ట్ర వాసులు రాష్ట్రపిత గా పిలుస్తుంటే, భారతదేశ ప్రజలు మాత్రం మహాత్ముడని తమ మనసుల్లో నిలుపుకున్నారు. మహనీయుడు పూలే 200వ జయంతి సందర్భంగా స్మరిద్దాం.. సమాజహిత ఆశయ సాధనకు కృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు ,మండల ఓ బీ సీ అధ్యక్షులు గోపు రామకృష్ణ (ఆర్కే నాయుడు), కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుగులోతు ప్రియాంక నాయక్ , జూలుపాడు మాజీ ఎం పీ టీ సీ దుద్దుకూరి మధుసూదన్ రావు యువజన నాయకులు దుద్దుకూరి సుమంత్ మండల కాంగ్రెస్ నాయకులు అన్ని గ్రామపంచాయతీ సర్పంచులు ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తస్మాత్ జాగ్రత్త యువత మేలుకో బెట్టింగ్ మనకోజూలూరుపాడు ఎస్ ఐ బాదావత్ రవి



జూలూరుపాడు ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం యువతకు జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ బాధావత్ రవి ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్లు జరుగుతున్న వేళ బెట్టింగ్ ల పర్వం జరుగుతుంది అది ఒక మాయాజాలం ఫోన్ యాప్ ల ద్వారా యూకులను మోసం చేయడం జరుగుతుందని యువత మేలుకొని బెట్టింగ్ ఆన్లైన్ ప్రలోభాలకు గురి కావద్దని బెట్టింగ్ యసనాల కు గురై ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడి నిరాశయులు గా మిగిలిపోయారు. బెట్టింగ్ లు చట్ట ప్రకారం నేరం బెట్టింగులకు పాల్పడుతున్నట్లు పోలీసు వారి దృష్టికి వస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాము అని జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి అన్నారు.

# ముదిరాజ్ ముద్దుబిడ్డ మహాత్మ జ్యోతిరావు పూలే

## భారతదేశ సామాజిక విప్లవ ప్రధాత మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు



భూపాలపల్లి జిల్లా 11 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం అంబేద్కర్ సెంటర్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిబీసీ జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ జిల్లా అధ్యక్షుడు తాటికంటి రవికుమార్ మాట్లాడుతూ సమాజంలో విద్య కోసం, మహిళల కోసం పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఈ సమాజంలో బీసీల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడు పూలే మార్గం లో బీసీల కోసం బీసీల హక్కుల కోసం బీసీ రిజర్వేషన్లు అమలు చేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమా నిర్వాహక అధ్యక్షులు కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ సామాజిక రాజకీయ సాంస్కృతిక మార్పు తీసుకువచ్చినటువంటి ఆధునిక విప్లవకారుడు ముదిరాజ్ ముద్దుబిడ్డ మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా సమాజంలో అట్టడుగు వర్గాలు శూద్రులు మహిళల అభ్యున్నతి కోసం సత్యశోధక్ సమాజ్ అనే సంఘాన్ని ఏర్పాటు చేసి సమాజంలో విప్లవాత్మకమైనటువంటి మార్పు తీసుకొచ్చినటువంటి మహనీయుడు, అదేవిధంగా పూలే రాసినటువంటి గులాంగిరి గ్రంథాన్ని ఈ జిల్లాలో ఉన్నటువంటి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు తప్పకుండా చదవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దీజ రాజ గా జిల్లా నాయకులు దొంగల రాజేందర్ యాదవ్,ముత్యాల రవికుమార్ నాయి, గోపరాజు రాజు రజక, పెంట సదన్న యాదవ్, సర్వేశం, చిత్తారి రాజేష్, వంగపండ్ల రాజయ్య యాదవ్,బీసీ జిల్లా యూత్ అధ్యక్షులు మద్దెల విజయ్ గౌడ్, రాజయ్య, పెంజల రమేష్, లక్ష్మయ్య, గీసా సంపత్, తదితరులు పాల్గొన్నారు.


# వ్యసన బాధితులకు అండగా కొత్త అడుగు సమగ్ర చికిత్స పునరావాస సేవలు ప్రారంభం

## కొత్తగూడెం కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 12(విజన్ ఆంధ్ర)కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడిక్షన్ కౌన్సిలింగ్ సెంటర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన తెలిపారు.అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ కేంద్రం ద్వారా బాధితులకు ప్రత్యేక వైద్య చికిత్సలు, నిపుణుల పర్యవేక్షణలో పునరావాస సేవలు, నిరంతర కౌన్సిలింగ్ అందించనున్నట్లు వివరించారు. చికిత్స కోసం వచ్చిన బాధితులతో మాట్లాడిన కలెక్టర్, వారి సమస్యలు తెలుసుకొని వైద్యులను సమగ్ర చికిత్స అందించాలని సూచించారు."డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంగ్తెనింగ్ డే" సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు, శిల్డులను అందజేశారు. యువతలో అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు.వ్యసన నిర్మూలనలో ప్రభుత్వ శాఖలు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని, కుటుంబ సభ్యులు బాధితులకు మద్దతుగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు 450 క్వింటాళ్లు స్వాధీనం



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 12(విజన్ ఆంధ్ర)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై జిల్లా యంత్రాంగం గట్టి దాడులు చేపట్టి 450 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుంది. నిందితులపై కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు.ఇల్లెందు మండలం రేపల్లెవాడలో తెల్లవారుజామున జరిగిన ప్రత్యేక తనిఖీలలో 200 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా వాహనాలకు ఎక్కిస్తున్న సమయంలో అధికారులు పట్టుకున్నారు. ఒక లారీ, ఒక బొలెరో వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.టేకులపల్లి మండలంలో మరో ఘటనలో 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఛత్తీస్‌గఢ్‌కు తరలించే ప్రయత్నాన్ని అడ్డుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు ఘటనలపై సవివర విచారణ కొనసాగుతోంది.ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని దారి మళ్లించడం తీవ్రమైన నేరమని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. జిల్లాలో నిరంతర తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి అక్రమ రవాణాపై సమాచారం అందించాలని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని విజ్ఞప్తి చేశారు.

# సామాజిక సమానత్వానికి మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే

## జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 12(విజన్ ఆంధ్ర)సామాజిక సమానత్వం, విద్యా వ్యాప్తి కోసం జీవితాంతం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే దేశానికి మార్గదర్శకుడిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పడంలో జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్యతనిస్తూ, ముందుగా తన భార్యకు విద్య అందించి, మహిళల సాధికారతకు పునాది వేసిన మహనీయుడు పూలే అని ఆయన పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, వారికి సామాజిక న్యాయం అందించేందుకు కొత్త దారులు చూపిన గొప్ప సంస్కర్తగా ఆయన నిలిచారని తెలిపారు. జాతి, వర్ణ వివక్షలను వ్యతిరేకిస్తూ సమాన హక్కుల సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో పనిచేసిన పూలే ఆలోచనలు ఈనాటికీ ఎంతో ప్రాసంగికమని



అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి దినేష్ ఎ.డి. మైన్స్, ఉపేందర్ ఇ.డి ఎస్.సి. కార్పోరేషన్, జి. శ్రీనివాస్ జిల్లా ఆడిట్ అధికారి ద సుదీర్ కుమార్ పంచాయితీరాజ్ శాఖ,జిల్లా అధికారులు, బి సి సంఘ నాయకులు కొదుమూరు సత్యనారణ బొర్రా జయమ్మ గుమలాపురం సత్యనారణ జి. కృష్ణ గారు, ఇంద్రాల మురళి, వారాధి సత్యనారాయణ , బండి రాజుగౌడ్, కార్యాలయ సిబ్బంది తదితరులు కార్యాక్రమంలో పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు జిల్లాకు గర్వకారణం - కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 12(విజన్ ఆంధ్ర)పాల్వంచలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్య విధానం పరిషత్ ఆసుపత్రుల సిబ్బందికి ప్రశంస పత్రాలను జిల్లా కలెక్టర్ అంకిత్ అందజేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో వైద్య సిబ్బంది చేసిన సేవలను ఆయన అభినందించారు.గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం సవాలుతో కూడుకున్నప్పటికీ, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో టెలిమెడిసిన్, డిజిటల్ కనెక్టివిటీ, మొబైల్ వైద్య సేవల ద్వారా ప్రజలకు సమయానికి చికిత్స అందించడం సాధ్యమవుతోందని పేర్కొన్నారు.ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, నర్సులు, వైద్యులు, జ్లి స్థాయి అధికారుల సమన్వయంతోనే జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులు లభించాయని తెలిపారు. ఈ విజయాన్ని కొనసాగిస్తూ, రాబోయే రోజుల్లో రాష్ట్రంతో పాటు దేశ స్థాయిలో కూడా జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు.ప్రతి పల్లె, ప్రతి గిరిజన ప్రాంతానికి మెరుగైన వైద్య సేవలు చేరేలా కృషి చేయాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ సూచించారు.

# విద్య, సమానత్వం, సామాజిక న్యాయం పూలే సిద్ధాంతాలే మార్గదర్శకం

## బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 1౯౯వ జయంతి వేడుకలు

షాద్ నగర్, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 11 బీసీ సేన ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సదర్ శ్రీను కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన సామాజిక సంస్కరణలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... సదర్ శ్రీనివాస్, పూలే ఆలోచనలు నేటికీ సమాజానికి దిక్సూచిలా నిలుస్తున్నాయని అన్నారు. విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందని, ఆ విలువలను కొనసాగించాల్సిన బాధ్యత అందరిదేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షురాలు కె. సరస్వతి, ఉపాధ్యక్షురాలు కె. పద్మ, 3వ వార్డు అధ్యక్షురాలు బాలమణి, 17వ వార్డు అధ్యక్షురాలు యాదమ్మతో పాటు యాదయ్య, వరుణ్, రాజేష్, చెన్నయ్య, మారుతి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి బాపూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

### మల్కాజగిరి ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, ఏప్రిల్ 11, (విజన్ ఆంధ్ర): మహాత్మా జ్యోతి బాపూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలనిమల్కాజగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. శనివారం సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా సైనిక్‌పురిలోని పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూసమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.సమానత్వ సమాజ నిర్మాణా నికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు క్యానం రాజ్యలక్ష్మీ, శ్రవణ్ కుమార్, మీనా ఉపేందర్ రెడ్డి , గోప్ రమణారెడ్డి ,సునీత యాదవ్ తో పాటుగా స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 20 న ఇంద్రవెల్లిలో నిర్వహించనున్న అమర వీరుల సంస్మరణ దినం ఏర్పాట్లను ఎమ్మెల్యే తో కలిసి పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఇంద్రవెల్లి,ఏప్రిల్ 11,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి లో ఈ నెల (ఏప్రిల్ 20)న నిర్వహించే అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా శనివారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్మారకస్థూపం వద్ద ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషాపాల్గొన్న అధికారులు, సిబ్బంది, గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల,ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

### 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వ్యసన విముక్తి వార్డు ప్రారంభం

### యువత పెడదోవ పట్టకుండా జాగ్రత్త వహించాలి



హావనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వ్యసన చికిత్స వార్డును ప్రారంభించిన అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్యువత మాదకద్రవ్యాల వైపు మళ్లకుండా భవిష్యత్తుపై దృష్టి సారించి చక్కగా చదువుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా యాంటీ డ్రగ్స్ "డ్రగ్స్ ను నిర్మూలిద్దాం" అనే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిజిహెచ్ లో మాదకద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన ఎడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ వార్డును అదనపు కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వైపు మళ్లకుండా భవిష్యత్తుపై దృష్టి సారించి చక్కగా చదువుకోవాలని సూచించారు. నేటి యువతే రేపటి దేశ భాగ్యవిధాతలని, డ్రగ్స్ వల్ల శారీరక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, మానసిక వికాసం ఆగిపోయి యువ బంగారు భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉంటుందన్నారు. డ్రగ్స్ రహిత సమాజం నిర్మించడం కేవలం ప్రభుత్వం లేదా పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు స్నేహితులు ఒకరిపై ఒకరు నిఘా ఉంచుకుని, ఎవరైనా తప్పుదారి పడితే వారిని ప్రేమతో మార్చడానికి ప్రయత్నించాలన్నారు. వైద్య వృత్తి ఎంతో గొప్పదని వైద్యులు సమాజానికి ఉపయోగపడేవిధంగా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ అంశంపై నిర్వహించిన క్విజ్ మరియు వ్యాసర చిన్న పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డిఎస్పీ బాలాజీ నాయక్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, సూపరింటెండెంట్ అరుణకుమారి, ఈగల్ విభాగం డిఎస్పి హరిచంద్ర రెడ్డి, వైద్య విద్యార్థులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలునివాళులర్పించిన మున్సిపల్

### చైర్మన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్లు



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఘనంగా నివాళులర్పించారు.ఎఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, భారతదేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు పూలే చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించేందుకు ఆయన తన జీవితాన్నే అంకితం చేశారని పేర్కొన్నారు. పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన అడుగుజాడల్లో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.ఎఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, జములమ్మ, పర్వీన్ షకీల్, భాగ్యలక్ష్మి శివ, శివ సాయి, తాటికొండ కృష్ణ, మరియు స్థానిక నేతలు మున్సిపల్ అధికారులు, సిబ్బంది అందరూ కలిసి పూలే సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలకు అనుగుణంగా పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



నిజామాబాద్, ఏప్రిల్ 11 : ( విజన్ ఆంధ్ర ) మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దుబ్బ లోని మున్నూరు కాపు కల్యాణ మండపంలో పూలే జయంతి వేడుక నిర్వహించారు. అంతకుముందు వినాయకనగర్ లోని మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ కే.ఉమారాణి, ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, బీసీ సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను పారద్రోలేందుకు మహాత్మ జ్యోతిబాపూలే కొనసాగించిన కృషి అమోఘమని అన్నారు. అడుగడుగునా అవరోధాలు, అవమానాలు ఎదురైనప్పటికీ ఏమాత్రం చలించకుండా సాంఘిక దురాచారాలను దూరం చేసేందుకు పూలే ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. అణగారిన వర్గాలు సమానత్వం సాధించాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తించి వారికి విద్య అందేలా విశేషంగా కృషి చేశారని, మహిళల విద్య కోసం ప్రత్యేకంగా మొట్టమొదటి పాఠశాలను స్థాపింపజేశారని అన్నారు. ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ప్రభుత్వం బీ.సీ గురుకులాలకు జ్యోతిబాపూలే పాఠశాలలుగా నామకరణం చేస్తూ నాణ్యమైన భోజనం, వసతి సదుపాయాలు కల్పిస్తోందన్నారు. మహనీయులు చూపిన బాటలో పయనిస్తూ వారి ఆశయాల సాధన కోసం కృషి చేసినప్పుడే మన జీవితానికి కూడా సార్థకత చేకూరుతుందన్నారు. జ్యోతిబా పూలే చూపిన బాటలో పయనిస్తూ, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. జయంతి సభలో మేయర్ ఉమారాణి, ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ లు మాట్లాడుతూ, జ్యోతిబా పూలే సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, బీసీ సంఘాల బాధ్యులు బుస్స ఆంజనేయులు, నరాల సుధాకర్, నరేందర్ గౌడ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

### అదనపు ఎస్పీ శంకర్




గద్వాల ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర)సామాజిక విప్లవకారుడు, సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహాత్మా జ్యోతి రావు పూలే గారి జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు ఎస్పీ శంకర్ గారు పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అదనపు ఎస్పీ శంకర్ మాట్లాడుతూ, సమాజంలో కుల, వర్గ, లింగ అసమానతలను నిర్మూలించేందుకు పూలే చేసిన పోరాటం అపూర్వమని కొనియాడారు. మహిళా విద్యకు పునాది వేసిన మహోన్నత నాయకుడిగా, అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడిగా ఆయనను స్మరించుకున్నారు.పూలే ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకాలు కావాలని, ముఖ్యంగా యువత ఆయన స్ఫూర్తిని గ్రహించి సమానత్వం, న్యాయం, విద్యా ప్రాముఖ్యతలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించి, వివక్షలకు తావులేని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహాత్మా పూలే గారి సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలో నడవాలని సంకల్పించారు.

## పెర్కిట్ మహిళా ప్రాంగణం ఉదంతంపై కలెక్టర్ సీరియస్

### బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశం



నిజామాబాద్, ఏప్రిల్11 :(విజన్ ఆంధ్ర) పెర్కిట్ మహిళా ప్రాంగణంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనను కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్రంగా పరిగణిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ పి.ఇందిర శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ను కలిసి జరిగిన సంఘటన గురించి తెలియజేశారు. గత మార్చి నెల 02 వ తేదీ నుండి 31వ తేదీ వరకు బ్యూటిషియన్ కోర్సులో బాలికలు, యువతులకు మహిళా ప్రాంగణంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ కోర్సులో శిక్షణ అందించిన తాత్కాలిక ఇన్ స్ట్రక్టర్ గా కొనసాగిన స్నేహ, బాలికలు, యువతుల ఫోటోలు, ఫోన్ నెంబర్లను సతీష్ అనే వ్యక్తికి పంపించిందని అన్నారు. దీంతో సతీష్ కొంతమంది యువతులకు ఫోన్ లు చేసి, వాట్సప్ చాటింగ్ ల ద్వారా వేధింపులకు గురి చేశాడని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. బాధిత యువతులు ఈ విషయాన్ని గురువారం రోజున తమ దృష్టికి తేగా, పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించామని తెలిపారు. ఈ ఉదంతంపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. ఈ తరహా చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులైన వారిపై జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. పెర్కిట్ మహిళా ప్రాంగణంలో శిక్షణ పొందిన యువతులను వేధించిన ఘటనను తీవ్రంగా పరిగణిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ తరహా ఘటనలు జిల్లాలో ఎక్కడ కూడా పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని అన్నారు.

## అసమానతలను తొలగించేందుకు పోరాటం చేసిన పూలే

### అదనపు కలెక్టర్ నర్సింగరావు



గద్వాల ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర)సమాజంలోని అసమానతలను తొలగించేందుకు మహాత్మా జ్యోతిబాపూలే తన జీవితాంతం కృషి చేశారని అదనపు కలెక్టర్ నర్సింగరావు కొనియాడారు.శనివారం మహాత్మా జ్యోతిబాపూలే 200వ జయంతి సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల ఐడిఓసి వద్ద పూలే చిత్రపటానికి అధికారులు, ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పూలే చిన్నతనం నుంచే చత్రపతి శివాజీ, జార్జి వాషింగ్టన్ మొదలగువారి జీవిత చరిత్రలను చదవడం వలన అతనిలో దేశభక్తి, సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలు అలవడ్డాయన్నారు. అప్పటి సమాజంలో నిమ్న కులాల ప్రజలు వెనకబడడానికి కారణం విద్య లేకపోవడమేనని భావించి పాఠశాలలు నెలకొల్పడమే కాక పూలే స్త్రీ విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి బాలికల పాఠశాలలో ఆమెను ఉపాధ్యాయురాలిగా నియమించినట్లు తెలిపారు. కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ గులాం గిరి అనే పుస్తకాన్ని పూలే రచించడం జరిగిందన్నారు. 1878వ సంవత్సరంలో పూణేలో సత్య శోధక సమాజాన్ని స్థాపించి స్త్రీ, పురుష లింగ వివక్షతను ఆయన తీవ్రంగా విమర్శించారని పేర్కొన్నారు. అంతకుముందు గద్వాల బస్టాండ్ సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎస్పి మొగిలయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే మత్తుకు బానిస కాకుండా చూడాలి

### డ్రగ్స్ చికిత్స కేంద్రంను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



నిజామాబాద్ ఏప్రిల్11:(విజన్ ఆంధ్ర)విద్యార్థి దశ నుండే మత్తుకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఉద్బోధించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ కు బానిసైన వారికి చికిత్స కేంద్రాన్ని (డి అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ) ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిజామాబాద్ లోని రెండవ అంతస్తులో కమిషనర్ సాయి చైతన్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు క్రమశిక్షణతో పెంచాలని పాఠశాలలు కళాశాలలో ఉపాధ్యాయులు అధ్యాపకులు మత్తుపదార్థాల కు, వ్యసనాలకు అలవాటు పడకుండా అవగాహన కలిగించాలన్నారు. డ్రగ్స్ ను కానీ ఆల్కహాల్ ని గాని ఏ రూపంలో తీసుకున్న ఎంత మొత్తంలో తీసుకున్న డ్రగ్స్ ప్రివెన్షన్ ఆక్ట్ ప్రకారం చట్ట వ్యతిరేకం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఫార్మసీ కాలేజ్, మెడికల్ కాలేజ్ ల లో డ్రగ్స్ పై వివిధ అంశాల తో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సీపీ సాయి చైతన్య, డీఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు బానిస కావడం వారి భవిష్యత్తుకు సవాల్ గా మారుతున్నదని, మహిళలు ఎటువంటి మత్తు పానీయాలకు డ్రగ్స్ కు అలవాటు కాకుండా జాగ్రత్త పడుతూ వారి కుటుంబాలను డ్రగ్స్ కు అలవాటు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జీజీహెచ్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో టి డి అడిక్షన్ సెంటర్ ప్రారంభించడం వల్ల యువతకు సకాలంలో చికిత్స అందించడం వారిని తిరిగి జనజీవన స్రవంతిలో సాధారణ ఆరోగ్యవంతులుగా మార్చడంతో వారు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ ప్రొఫెసర్ డాక్టర్ నాగమోహన్, పిఎస్పిడి డాక్టర్ వెంకన్న, డిస్ట్రిక్ట్ సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ, డాక్టర్ రాజేందర్, డ్రగ్ ఇన్స్పెక్టర్స్ శ్రీకాంత్, శ్రీలత, నర్సింగ్ సూపర్డెంట్ చంద్రకళ, వైద్య కళాశాల సిబ్బంది, విద్యార్థులు, నర్సింగ్ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం

### పునాది వేసిన మహనీయుడు పునాది వేసిన మహాత్మ జ్యోతిరావు పూలే

శేరిలింగంపల్లి .ఏప్రిల్ 11: (విజన్ ఆంధ్ర)మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించిన ...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్, పటేల్ కుంట పార్క్ ఎదురుగా గల భారతీయ జనతా పార్టీ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలతో నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక విప్లవకారుడని, ఈరోజు ఆయన జయంతిని జరుపుకోవడం చాలా మంచి పరిణామమని , అప్పట్లోనే భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం పునాది వేసిన మహనీయుడని ,ఖ విద్య లేకపోతే సరైన జ్ఞానం, విజ్ఞానం ఉండదు అని నమ్మిన ఏకైక వ్యక్తి పూలే ని, అణగారిన వర్గాలకు మరియు మహిళలకు విద్య అందనప్పుడు, వారు బానిసలుగానే మిగిలిపోతారని,1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారని,ఎమహిళా సాధికారత కొరకు ఎతన భార్య సావిత్రిబాయి పూలేను చదివించి, ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, సమాజం ఎన్ని అవమానాలు చేసినా, రాళ్లు విసిరినా వెనకడుగు వేయకుండా స్త్రీ విద్య కోసం పోరాడారని, కుల వివక్షపై పోరాటం చేసేందుకు ,ఎకుల వ్యవస్థలోని అసమానతలను తొలగించడానికి సత్యశోధక సమాజ్ స్థాపించి ఎంతో కృషి చేశారని తెలిపారు, ఆయన చేసిన ఈ పోరాటం వల్లనే సామాజిక న్యాయం అనే మాటకు ఒక అర్థం లభించిందని, ఎమహాత్మా గాంధీ గారే పూలే ని నిజమైన మహాత్మా" అని కొనియాడారని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడా పూలే ని తన గురువుగా భావించిన మహోన్నత వ్యక్తి పూలే ని, ఎనేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, విద్యలో సమానత్వం వెనుక జ్యోతిరావు పూలే, సావిత్రిభాయి పూలే దంపతుల కృషి ఎంతో ఉందని,కుల, మత విభేదాలు లేకుండా అందరం కలిసిమెలిసి ఉండటం మరియు విద్యావంతులుగా ఎదగడమే ఆయన మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామరాజు,కేశవులు, నర్సింగ్ యాదవ్, మని భూషణ్ నరసింహ చారి, కృష్ణంరాజు, సందీప్ గౌడ్,కమలాకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, బాలు యాదవ్ ,గోపాల్ రావు ,ఆంజనేయులు యాదవ్ , నర్సింగ్ రావు, రాయల్ రఘు, సురేష్, విష్ణువర్ధన్ రెడ్డి, చాంద్ ,రాజు,సాయి, వేణు ,దినేష్, కళ్యాణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## 9 నెలల్లో నలుగురు కమిషనర్లు




కల్లూరు,ఏప్రిల్11(విజన్ ఆంధ్ర )గ్రామ పంచాయితీ గా ఉన్న కల్లూరు 2025 మే లో నూతన మున్సిపాలిటీగా ఏర్పడింది. తొలి కమిషనర్ సంపత్ కుమార్ మధిర నుంచి 7నెలలు ఇన్ఛార్జిగా కొనసాగించారు. తర్వాత రామచంద్రరావు 2 నెలలు,రామ దుర్గారెడ్డి 2నెలలు,ఆ తర్వాత సత్తుపల్లి నుంచి ఇన్ఛార్జిగా నరసింహ కొనసాగుతూ, సత్తుపల్లి మున్సిపాలిటీ ఎ సీ బి వివాదాల్లో ఉన్నారు. దీంతో గత నెల రోజులుగా కమిషనర్ కుర్చీ ఖాళీగా ఉంది. మున్సిపాలిటీకి పర్మినెంట్గా కమిషనర్ ని నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

## మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ క్రిటికల్ కేర్ సక్సెస్ స్టోరీ



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర : వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో58 సంవత్సరాల వ్యక్తి తీవ్ర శ్వాసకోశ సమస్యలు,అధిక జ్వరం, దగ్గు, శ్వాస వైఫల్యంతో అత్యంత ప్రమాదకర స్థితిలో ఆసుపత్రికి వచ్చారని అతనికి ఊపిరితిత్తుల సమస్యలను పూర్తిగా నెరవేర్చి నయం చేశామని ప్రముఖ పల్మనాజీ స్పెషలిస్ట్ డాక్టర్ ఎస్. అభిజాన్ తెలిపారు. శనివారం హనుమకొండ మెడికేవర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ అభిజాన్ మాట్లాడుతూ 58 సంవత్సరాల వయస్సు గల రోగికి గతంలో పల్మనరీ ట్యూబర్‌కులోసిస్ ఉండటంతో పాటు, ఊపిరితిత్తుల పనితీరు చాలా తక్కువగా ఉండడంవల్ల, అత్యవసర చికిత్సను అందించి నయం చేయగలిగామన్నారు. రోగిని ఐసీయూ లో ఉంచి, వెంటిలేటర్ సహాయం, ఇనోట్రోప్స్, బ్రాడ్ స్పెక్ట్రమ్ యాంటీబయోటిక్స్‌తో చికిత్స అందించి,రోగి విజయవంతంగా వెంటిలేటర్ నుంచి బయటపడి, ఐసీయూ నుండి వార్డుకు మార్చబడి, చివరికి కేవలం 1 లీటర్/నిమిషం ఆక్సిజన్ సహాయంతో స్థిరమైన ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారన్నారు. ఈ కేసు ముందస్తు చికిత్స, ఆధునిక క్రిటికల్ కేర్ మరియు టీమ్‌వర్క్‌తో అత్యంత ప్రమాదకరమైన ఊపిరితిత్తుల రోగులను కూడా విజయవంతంగా కాపాడగలమని నిరూపించిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పేషెంట్ బంధువులు, మార్కెటింగ్ టీం హెడ్ హరినాథ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర)డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మత్తు పదార్థాలతో యువత జీవితం అంధకారం అవుతుందని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం నేపథ్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఆదివారం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మత్తు పదార్థాల నియంత్రణ బలోపేత దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గద్వాల కృష్ణవేణి చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి వరకు ముఖ్య అతిథులు, వైద్యాధికారులు, విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో మత్తు ప్రభావితుల చికిత్స విభాగం, అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ సెంటర్ ను గద్వాల పురపాలక చైర్మన్ తుమ్మల జయలక్ష్మి, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎస్పీ మొగులయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కేంద్రంలో మత్తు పదార్థాలకు బానిసైన వారికి మానసిక వైద్య నిపుణుల ద్వారా చికిత్స, కౌన్సిలింగ్, ఉచిత మందులు



అందించబడతాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిర తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు తీవ్రమైన ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు తీసుకుని డ్రైవింగ్ చేయడం వలన జరిగే యాక్సిడెంట్లలో చాలామంది యువత ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని, ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా చదువుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. యోగ, ధ్యానం, వ్యాయామం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో వచ్చే ఒత్తిడిని సరైన ప్రణాళికతో అధిగమించవచ్చని తాత్కాలిక ఉపశమనం కోసం మత్తు పదార్థాలవైపు మళ్లడం భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. యువత ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకొని, కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని ప్రేరణాత్మకంగా పిలుపునిచ్చారు. డీఎస్పీ మొగిలయ్య మాట్లాడుతూరాష్ట్రంలో మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు, ఈ దిశగా ఈగల్ టీమ్ నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసై ఉంటే లేదా డ్రగ్స్ పంపిణీ జరుగుతున్నట్లు తెలిసినా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం మెడికల్, నర్సింగ్ కళాశాలల విద్యార్థులకి నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ హేమలత, ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ వెంకట దాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సంధ్య కిరణ్మయి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వైస్ డాక్టర్ నాగేశ్వరరావు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్లు శ్రీనివాసులు, మధు, వైద్య, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలేకు భారతరత్న ఇవ్వాలి

## ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్



నిజామాబాద్ ఏప్రిల్11:( విజన్ ఆంధ్ర)మహాత్మా జ్యోతిరావు పూలేకు భారతరత్న పురస్కారంతో గౌరవించాలని ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్‌డిమాండ్ చేశారు. పూలే 199వ జయంతి సందర్భంగా సిరికొండలోని సత్యశోధక్ పాఠశాలలో శనివారం బడి రజతోత్సవాలతోపాటు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాహెర్ మాట్లాడుతూ.. పూలే దృష్టిలో నిజమైన స్వాతంత్ర్యం అంటే కేవలం రాజకీయ స్వేచ్ఛ కాదని, సామాజిక స్వేచ్ఛ కూడా అని పేర్కొన్నారు. ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ఆచార్య లింబాద్రి మాట్లాడుతూ.. పూలే చూపిన దారిలో నడవాలంటే ముందుగా మనలోని వివక్ష భావాలను తొలగించుకోవాలని హితవు పలికారు. సమానత్వం, మానవత్వం అనే విలువలను మనమే ఆచరణలో పెట్టాలన్నారు.సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారు, పూలే ▪అంబేద్కర్ ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య ఎం.ఏ. మహమ్మద్ అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ సృజనాత్మక వినాశ సిద్ధాంతం ("జతీమ్ఞఅజవ ఐవర్‌తీబవ్ఞఅజవ ఎ్తవశీతీఎ") గురించి వివరించారు. దేశం అభివృద్ధి చెందాలంటే పాత వ్యవస్థను తొలగించే సృజనాత్మక వ్యవస్థను రూపొందించాలని, ఆ బాధ్యత నేటి యువతపై ఉందని పేర్కొన్నారు. ఇటీవలే ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన డా. మహమ్మద్ అబ్దుల్ మాలిక్‌ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సత్యశోధక్ పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య, తెలంగాణ కాలేజియేట్ సంయుక్త సంచాలకులు ఆచార్య. బాలభాస్కర్, నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫోరం అధ్యక్షులు వీజీఆర్ నారగోని, సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ సలహాదారు అడ్వకేట్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ నియంత్రణ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 11, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో...ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో ఔషధ నియంత్రణపై నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంస పత్రాలను, బహుమతులను అందజేసిన జిల్లా కలెక్టర్ రాజర్షిషాఅంతకుముందు రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డి–అడిక్షన్ సెంటర్ లో అందిస్తున్న చికిత్సలను, వైద్యులను, రోగులను అడిగి వివరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీలత, ఎస్ఐ సందీప్, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడవాలి



ముధోల్, ఏప్రిల్ 11:విజన్ ఆంధ్రబడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిబాపూలే ఎనలేని కృషి చేశారని జ్యోతిబాపూలే కమిటీ సభ్యులు అన్నారు. శనివారం మండల కేంద్రమైన ముధోల్ లోని జ్యోతిబా పూలే చౌరస్తా వద్ద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సం దర్భంగా పలువురు మాట్లాడుతూ జ్యోతి బాపూలే ఆదర్శనీయుడన్నారు. అనగరిన వర్గాల ప్రజలకు విద్యాబోధనలు చేసి న గొప్ప వ్యక్తి అని అన్నారు.దేశంలోనే మహాత్మ అని బిరుదు పొందిన ఒకే ఒక్కరు అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన చూపిన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వ్యవసాయ పరిశోధన కేంద్రంలో శాస్త్రవేత్త ఆకుల దినేష్ మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్, జ్యోతిబా పూలే కమిటీ సభ్యు లు పోతన్న యాదవ్, తాటేవర్ రమేష్,సాయన్న, గడ్డం సుభాష్, గౌతమ్,మదన్ మొరే,మహాదు,తదితరులున్నారు.

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ డివిజన్ నూతన అధ్యక్షుడిగా ఎడబోయిన శ్రీనివాసరెడ్డి నియామకం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 11÷సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో శనివారం రోజున తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకుల ఆధ్వర్యంలో యూనియన్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి యూనియన్ జిల్లా అధ్యక్షులు సత్తు మహిపాల్ రెడ్డి సూచన మేరకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వరయోగుల మురళీధర్ స్వామి జిల్లా కార్యదర్శి మహ్మద్ ఖుద్రత్ అలీ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ క్రమశిక్షణకు మారుపేరన్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రస్తుతం ఉన్న డివిజన్ బాడీని రద్దుచేసి నూతన బాడిని నియమిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు డివిజన్ అధ్యక్షునిగా ఎడబోయిన శ్రీనివాసరెడ్డిని నియమించినట్లు తెలిపారు. అధ్యక్షుడిగా ఈ రోజు నుండే అమల్లోకి ఉంటుందన్నారు. డివిజన్



యూనియన్ సభ్యులు అందరు కలిసి యూనియన్ ముందుకు తీసుకుపోవాలన్నారు.ఎవరైనా యూనియన్ కి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ప్రవర్తిస్తే యూనియన్ పేరు వాడుకున్నట్లు తెలిసిన తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు గూళ్ళ తిరుపతి, బండి మధుసూదన్,సంజీవ్, కుమార్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 16 మంది కి కారుణ్య నియామకాల కింద పోస్టింగులు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 11,(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో కారుణ్య నియామకాల కింద వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు ఎంపికైన 16 మంది అభ్యర్థులకు ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ రాజర్షిషా శనివారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ లో నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఉండి మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నియామకాలు చేపట్టిందని తెలిపారు. విధుల్లో చేరిన వారు అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. అభ్యర్థులను 10 రెవెన్యూ , 2 సేల్స్ టాక్స్ , 1 వెల్ఫేర్ , 1 వైద్య శాఖ, 1 అకౌంట్స్, 1 ఇరిగేషన్ శాఖలకు కేటాయించగా, మొత్తం 15 జూనియర్ అసిస్టెంట్, ఒక ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో వర్ణ, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఐలాపూర్ లో హైడ్రా కూల్చివేతలు

### భయాందోళనలో అమీన్పూర్ కిష్టారెడ్డిపేట ఐలాపూర్ గ్రామస్తులు



మెదక్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర. ఏప్రిల్ 11ఉమ్మడి మెదక్ జిల్లా అయిన సంగారెడ్డిలో శనివారం ఉదయం భారీ ఎత్తున పోలీసులు ఉదయం 8:30 గంటలకు మోహరించి హైడ్రా ఆధ్వర్యంలో మొదట ముఖీమ్ ఫామ్ హౌస్ ను కూల్చివేయడం జరిగింది.

అనంతరం అతని తమ్మునికి సంబంధించిన ఆరు అంతస్తుల భవనాన్ని కూల్చి వేశారు. దీనిలో భాగంగా చెరువు శిఖం ఆనుకొని కొంతమంది ఇండిపెండెంట్ నిర్మించుకున్న ఇల్లులను వదిలేసి పక్కన ఉన్న ఖాళీ స్థలాలలో హద్దులను ఏర్పాటు చేయడం రోడ్డు పక్కన గల ఖాళీ స్థలాల యొక్క కంచెలను సైతం కూల్చేసి బోర్డర్లను ఏర్పాటు చేయడం వేలకోట్ల భూమిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని హైడ్రా అధికారులు అంచనా వేస్తున్నారు. కిష్టారెడ్డిపేట నుండి బీరంగూడ వెళ్లే మార్గంలో ఉన్న షెడ్లను కూల్చడం జరిగింది రామ్కీ దోశ నుండి పటేల్ కూడా వరకు రోడ్డు పక్కన వెలిసిన చిరు వ్యాపారాల చేసుకునే వ్యాపారుల యొక్క షెడ్లను కూడా కూల్చడం జరిగింది. ఇంకా ఎక్కడ ఏం జరుగుతుందో అన్న భయాందోళనలో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు.

# ఐలాపూర్ లో హైడ్రా కూల్చివేతలు ఉదయం నుండి కొనసాగుతున్న కూల్చివేత

## భయాందోళన లో అమీన్పూర్ కిష్టారెడ్డిపేట భయంతో ఐలాపూర్ గ్రామస్తులు


ఉమ్మడి జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర. ఏప్రిల్ 11ఉమ్మడి మెదక్ జిల్లా అయిన సంగారెడ్డిలో ఈరోజు ఉదయం భారీ ఎత్తున పోలీసులు ఉదయం 8:30 గంటలకు మోహరించి మొదట ముఖీమ్ ఫామ్ అవుజును కూల్చివేయడం జరిగిందిఅనంతరం తాను తమ్మునికి సంబంధించిన ఆరు అంతస్తుల భవనాన్ని బిల్డింగును కూల్చి వేశారు దీనిలో భాగంగా చెరువు శిఖం కానుకొని ఉన్న కొంతమంది ఇండిపెండెంట్ నిర్మించుకున్న ఇల్లులను వదిలేసి పక్కన ఉన్న ఖాళీ స్థలాలలో హద్దులను ఏర్పాటు చేయడం రోడ్డు పక్కన గల ఖాళీ స్థలాల యొక్క కంచెలను సైతం కూల్చేసి బోర్డర్లను ఏర్పాటు చేయడం వేలకోట్ల భూమిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని హైడ్రా అధికారులు అంచనా వేస్తున్నారు కిష్టారెడ్డిపేట నుండి బీరంగూడ వెళ్లే మార్గంలో ఉన్న షెడ్లను కూల్చడం జరిగింది రామ్కీ దోశ నుండి పటేల్ కూడా వరకు రోడ్డు పక్కన వెలిసిన చిరు వ్యాపారాల చేసుకునే వ్యాపారుల యొక్క షెడ్లను కూడా కూల్చడం జరిగింది ఇంకా ఎక్కడ ఏం జరుగుతుందో అన్న భయాందోళనలో ప్రజలుబిక్కుబిక్కుమంటున్నారు

# సిద్దిపేట జిల్లా వెనుకబడిన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి పులే జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 11 ఏప్రిల్ సిద్దిపేటజిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి ఉత్సవాలకు జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ ) అబ్దుల్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.ముందుగా మహాత్మ జ్యోతిబాపూలే 200 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన 200 సంవత్సరాల క్రితం జన్మించిన ఆయన జీవిత ప్రయాణం, సాధించిన విజయాలు,ఒడిదుడుకులు గూర్చి నేటి యువత తెలుసుకోవాలని సూచించారు. ఆయన యొక్క చరిత్రను చదివి నేటితరం ప్రజలకు దాని యొక్క ప్రాముఖ్యతను తెలపాలి. నేడు మనం కులం, మతం, జాతి, లింగ బేధాలు లేకుండా ఇలా జీవిస్తున్నాము అంటే రెండు వందల సంవత్సరాల క్రితం మహాత్మ జ్యోతిబాపూలే లాంటి వారు చేసిన త్యాగాల ఫలితంగానే అని తెలుసుకోవాలి. జీవితంలో ఎదగాలంటే అది చదువుతూనే సాధ్యమవుతుందని ఒక దృఢ సంకల్పం వారికి ఉండేది. ఎన్నో కష్టాలు, అవమానాలు పడుతూ చదువు కొనసాగించారు. తన భార్య సావిత్రిబాయి పూలేకు సైతం చదువు చెప్పించి బాలికల విద్యకు నాంది పలికారు. కుటుంబ సభ్యులు, సమాజం ప్రతి ఒక్కరూ తాను చేస్తున్న పనులకు అడ్డంపడిన తను దృఢ సంకల్పంతో అనుకున్న పనిని ఎన్ని ఒడ్డులు కొడుకులు ఎదురైన ఎదుర్కొని పూర్తి చేసి సాధించే తత్వం నేటితరం యువత జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతులనుచూసినేర్చుకోవాలనిసూచించారుకార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, డీఆర్వో నాగరాజమ్మ, బీసీ వెల్ఫేర్ అధికారి సయ్యద్ రఫీ, నాయకులు పయ్యావుల రాములు, పోచబోయిన శ్రీహరి యాదవ్, మామిండ్ల ఐలయ్య, మురళీకృష్ణ, నవీన్ గౌడ్, ప్రశాంత్, పర్శరాములు, కోటగిరి ప్రభాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారి అదృశ్యం



మల్కాజిగిరి, ఏప్రిల్ 11, (విజన్ ఆంధ్ర): భార్యతో గొడవపడి ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన భర్త అదృశ్యమైన సంఘటననేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నేరేడ్మెట్ జేకే కాలనీకి చెందిన చీకోటి మణికంఠ (33) వృత్తి రీత్యా వ్యాపారి. ఈ నెల 10వ తేదీ రాత్రి తన భార్య తో గొడవపడ్డాడు.ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి బయలు దేరి వెళ్ళి తిరిగి రాలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులు శనివారం నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

### డాక్టర్స్ అండ్ డాక్టర్స్ హాస్పిటల్ ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. ఏప్రిల్ 11: ( విజన్ ఆంధ్ర)హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని మదీనగూడా లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్స్ అండ్ డాక్టర్స్ హాస్పిటల్ ను తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, దాత్రి గౌడ్, యాదగిరి, ప్రసాద్, శ్రీనివాస్, పద్మారావు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికిప్రతిఒక్కరూ సహకరించాలి

ఊట్కూర్, ఏప్రిల్ 11 ( విజన్ ఆంధ్ర) క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహదపడుతుందని క్రీడాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలనిపెద్దపోర్ల సర్పంచ్ బోయిన్ పల్లి కాశమ్మఅన్నారు. శనివారంఊట్కూర్ మండల పరిధిలోనిపెద్దపోర్లలో మేరా యువభారత్ ఆధ్వర్యంలో యువ మండల వికాస్ అభియాన్ కార్యక్రమం నిర్వహించి క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, మేరా యువభారత్ జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్న యువజన సంఘాలను మేరా యువభారత్‌తో అనుసంధానం చేస్తున్నామన్నారు. ఈ అనుసంధానం ద్వారా యువజన సంఘాలకు అనేక అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తాయని అన్నారు.యువజన సంఘం సభ్యులకు వాలీబాల్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, ఫ్రిస్బీ, స్కిప్పింగ్ వంటి క్రీడా సామగ్రిని వాల్మీకి, వివేకానంద యూత్ లకు క్రీడా సామగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. మేరా యువభారత్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం చాలా గర్వకారణం అని, గ్రామ యువతలో క్రీడా స్పూర్తిని పెంపొందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. పలు యువజన సంఘాలకు క్రీడా సామగ్రి పంపిణీ చేయడం చాలా అభినందనీయమని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ యువజన సంఘాలను బలోపేతం చేసివారిని సామాజిక సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తాయనిప్రశంసించారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ రవికుమార్, సి ఆర్ పి రాజశేఖర్, నరేష్ గౌడ్,వార్డ్ మెంబర్ రమేష్,బీజేపీ బూత్ అధ్యక్షుడు శివ గౌడ్, యువనాయకులు బోయిన్ పల్లి నరేష్, కృష్ణయ్య, సంటి రవి, సత్యం అంజి, వరప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తున్న పెద్దపోర్ల సర్పంచ్ కాశమ్మ.

# ఘనంగా పవన్ సిద్ధార్థ ఉపనయన మహోత్సవం



మల్కాజిగిరి, ఏప్రిల్ 11, (విజన్ ఆంధ్ర): ఆనంద్ బాగ్‌లోని శ్రీ లలిత పరమేశ్వరి దేవస్థానంలో సరిపెల్లి సీతాపతి రావు, శేషమ్మ మనుమడు వెంకట పవన్ సిద్ధార్థ ఉపనయన మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. వేదపం డితుల ఆశీర్వచనాల మధ్యజరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే నిర్వహించిన ఉపనయన మహోత్సవ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, బాలుడినిఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ బాలుడు విద్యా, సాంస్కృతిక విలువలతో ఎదిగి మంచి భవిష్యత్తు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సరిపల్లి శ్రీనివాస్, వెంకటలక్ష్మి, ప్రసన్న కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో పాటు మల్కాజి గిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశు రాం రెడ్డి, పేపర్ శీను, జనా ర్ధన్, బాలకృష్ణ, ఉమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం లో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 11, (విజన్ ఆంధ్ర) చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యం అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లో స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి కార్యక్రమానికి ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు ఆహ్వానితులను అలరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను గుర్తించి, వాటి నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంస్కర్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. విద్య ద్వారానే అంటరానితనం, స్త్రీ పురుష అసమానతలు తొలగిపోతాయని నమ్మిన ఆయన, తన భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలిని చేసి దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిని చేశారని గుర్తు చేశారు. వారి కృషి ఫలితంగానే నేడు భారత రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు విద్య మరియు రిజర్వేషన్ల రూపంలో అనేక ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్ ఫోన్లు, మత్తు పదార్థాల వంటి అనవసరమైన ఆకర్షణలకు లోనుకాకుండా తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరుతూ, ఆదిలాబాద్ జిల్లా జైనద్ లో సుమారు 20 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన జ్యోతిబా పూలే పాఠశాల భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని, విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను సైతం పెంచడం జరిగిందని వివరించారు. మహనీయుల జీవిత చరిత్రలను




స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ, సుమారు రెండు వందల ఏళ్ల క్రితం, దేశానికి స్వాతంత్ర్యం రాకముందే సామాజిక అస్పృశ్యతను ఎదురించి, పేద వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషిని కొనియాడారు. విద్య అనేది కేవలం కొందరికే పరిమితమైన ఆ రోజుల్లో, ప్రతి ఒక్కరికీ విజ్ఞానం అందాలని, సమాజ వికాసం జరగాలని నమ్మిన గొప్ప ఆదర్శమూర్తి పూలే అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాలు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నాయని, ఈ అవకాశాలను అందరూ అందిపుచ్చుకోవాలన్నారు. విద్య పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, పేద వర్గాలకు విద్యను అందించడంలో మన వంతు కృషి ఉండాలని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహనీయుల జీవిత చరిత్రను చదవడం లేదా త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే సరిపోదని, వారి ఆలోచనా విధానాన్ని ఎప్పుడైతే మనం ఆచరణలో పెడతామో అప్పుడే సార్థకత లభిస్తుందని అభిప్రాయపడ్డారు. గతంలో సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, ముఖ్యంగా మహిళల పట్ల ఉన్న వివక్షను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు వితంతువుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని, శుభకార్యాలకు కూడా వారిని రానివ్వని దుస్థితి ఉండేదని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతికి అనేక అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. బీసీ సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు జిల్లాలో త్వరలోనే 'బీసీ ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ హాల్స్' నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. భవన నిర్మాణాలు లేని సంఘాలకు 5 లక్షల రూపాయల చొప్పున మంజూరు చేస్తూ, స్థల కేటాయింపు ప్రక్రియ వేగవంతం చేసేలా చూస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సుకుమార్ పెటుకులే పూలే జీవిత చరిత్ర పై రచించి రూపొందించిన ఆడియోసిడిని కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యే ఆవిష్కరించి, వివిధ పాఠశాలల విద్యార్థులకు పూలే జీవిత చరిత్ర పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు మెమెంటో, ప్రశంస పత్రాలను కలెక్టర్, ఎమ్మెల్యే అందజేశారు. అంతకుముందు స్థానిక బిసి సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో, భుక్తాపూర్ లోని పూలే కూడలిలో, దస్నాపూర్ లోని బిసి స్టడీ సర్కిల్ ఆవరణలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా చిత్రపటాలకు, విగ్రహాలకు కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్, అధికారులు, కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, బిసి సంక్షేమ అధికారి సోనియా, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారి, ఈడి మనోహర్, కౌన్సిలర్లు శ్రీనివాస్, స్వాతి, కుల సంఘాల నాయకులు దత్తు, సుకుమార్ పెట్కులే, మల్లేష్, గణేష్, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# 13 ఏళ్ల భూ సమస్యకు పరిష్కారం

## గిరిజన రైతులకు పట్టాల పంపిణీ

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 11, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని పల్సిబి తండాకు చెందిన గిరిజన రైతుల 13 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా చొరవతో సమస్యను వేగంగా పరిష్కరించి, రైతులకు భూ పట్టాలు అందజేశారు. ఫారెస్ట్, రెవెన్యూ శాఖల మధ్య సరిహద్దు వివాదాలు, సర్వే నంబర్లలో ఉన్న సాంకేతిక సమస్యల కారణంగా పల్సిబి తండాకు చెందిన సుమారు 9 మంది ఎస్టీ రైతులు దశాబ్దకాలంగా పట్టాలు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంలో కూడా వారు వెనుకబడ్డారు. రైతులు తమ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగానే, ఆయన వెంటనే స్పందించి సీసీఎల్ఏ అధికారులతో సమన్వయం చేసి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టర్ పర్యవేక్షణలో రెవెన్యూ యంత్రాంగం చర్యలు చేపట్టి సమస్యను కొలిక్కి తెచ్చింది. ఈ పరిష్కారంలో భాగంగా మొత్తం 30 ఎకరాల భూమిని అర్హులైన రైతులకు కేటాయించారు. 9 మంది రైతులకు వారి సాగు విస్తీర్ణం ఆధారంగా 2 నుండి 3 ఎకరాల



వరకు పట్టాలు కలెక్టర్ స్వయంగా అందజేశారు. పట్టాలు అందుకున్న రైతులు శనివారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆనందం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తమ దీర్ఘకాల సమస్యను పరిష్కరించినందుకు ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంఆర్ఓ రాజ్‌మోహన్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణ సమాజ బాధ్యత:జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 11, (విజన్ ఆంధ్ర) మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో ఔషధ నియంత్రణ, హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్ వినియోగంపై స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి రిమ్స్ ఆడిటోరియం వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించి పాల్గొన్నారు. అనంతరం రిమ్స్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో డ్రగ్స్ నియంత్రణ అత్యంత ముఖ్యమైన అంశమని,ముఖ్యంగా 'అల్ప్రాజోలం' వంటి ప్రమాదకరమైన హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్ విషయంలో కెమిస్ట్‌లు, ఫార్మసిస్ట్‌లు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇటువంటి మందులను విక్రయించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్నపాటి జలుబు, దగ్గుకు నేరుగా యాంటీబయాటిక్స్ వాడకూడదని, షెడ్యూల్ హెచ్, హెచ్1 మందులను డాక్టర్ల సలహా మేరకే తీసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఏ మందులు పని చేయని పరిస్థితి వస్తుందని వివరించారు. రిమ్స్, మెడికల్ కళాశాల ప్రాంగణాల్లో సింథటిక్ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగంపై నిఘా ఉంచాలని హెచ్ఓడీలను ఆదేశించారు. మత్తుకు బానిసైన విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు డీ–అడిక్షన్ సెంటర్లను ఉ




పయోగించుకోవాలని సూచించారు. అత్యధిక మోతాదులో మందులు వాడటం వల్ల కిడ్నీలు, లివర్ వంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని, దీనిపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని కోరారు. మందుల దుకాణాల్లో క్యూఆర్ కోడ్ విధానం ద్వారా మందుల దుష్ప్రభావాలను తెలుసుకునేలా వినియోగదారులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఔషధ నియంత్రణపై వైద్యులు, ఔషద షాపుల యజమానులతో ప్రతిజ్ఞ చేయించి, సంబంధిత పోస్టర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీలత, ఎస్ఐ సందీప్, మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజంలో సమానత్వం, కుల వివక్ష నిర్మూలన కోసం జ్యోతిరావు పూలే చేసిన పోరాటం మనకి నిత్యం స్ఫూర్తిని నింపాలి

## తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 11 ,(విజన్ ఆంధ్ర) అణగారిన వర్గాల కోసం కృషి చేసిన మహనీయులు గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ(డీసీసీ) కార్యాలయం లో జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి. ఈ సందర్భంగా జ్యోతి బాపూలే దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ నినాదాలు చేస్తూ వారిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బెజ్జంకి అనిల్ , గోలి సంజయ్, మంగేష్, పార్టీ నేతలు, కార్యకర్తలు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల, మహిళల హక్కుల కోసం కృషి చేసిన ఆ మహనీయుడు మనకు ఎప్పటికీ ఆదర్శమన్నారు. సమాజంలో సమానత్వం, అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన జ్యోతిరావ్ పూలే ఆశయాలు ఆదర్శంగా తీసుకోని మనమంతా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

# మన భవిష్యత్తు తరాలకు ఆస్తులు కాదు మంచి ఆరోగ్యం ,ప్రశాంత జీవితం ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది

## ఆరోగ్య శేరిలింగంపల్లి నియోజకవర్గంగా తీర్చిదిద్దాడమే నా ధ్యేయం ఎమ్మెల్యే .పిఎసి. చైర్మెన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి.ఏప్రిల్ 11: (విజన్ ఆంధ్ర)హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని =జ కాలనీ లో రూ. 25 లక్షల రూపాయల అంచనావ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మరియు పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆటవిడుపు పరికరాలు ను మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ఈ సందర్భంగా మాట్లాడుతూ =జ కాలనీ లో ఈ రోజు ఓపెన్ జిమ్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఓపెన్ జిమ్ ద్వారా ఉదయం ,సాయంత్రం వాకింగ్ కు వచ్చే పిల్లలు ,పెద్దలు , వృద్ధులు జిమ్ చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని పిల్లలకు ఆటస్థలం ఏర్పాటు చేయడం జరిగినది అని. అందరూ విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని రాబోయే రోజులలో మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరిన్ని కాలనీ లలో ఓపెన్ జిమ్



లను ఏర్పాటు చేసి, ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతున్నదని , ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని, ఆరోగ్యమే మహా భాగ్యం అని, కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని హఫీజ్పేట్ డివిజన్ లో గల పార్క్ లను అన్ని రంగాలలో సుందరికరించి,అన్ని హంగులతో ,అన్ని రకాల మౌళిక వసతులతో సుందరికరించి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని, వాకింగ్ ట్రాక్ నిర్మాణం ద్వారా పిల్లలకు, పెద్దలకు వాకింగ్ చేసుకోవడానికి సులభంగా ఉండి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుంది అని , మెష్ ఏర్పాటు చేయడం జరిగినది అని, పార్క్ చుట్టూ చదును చేయడం జరిగినది, పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ,అన్ని రకాల వసతులు కలిపిస్తామని, పార్క్ లలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు దాత్రి గౌడ్, లక్ష్మారెడ్డి, మిరియాల ప్రీతమ్ ,యాదగిరి, మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో జరుగుతున్న లవ్ జీహాద్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికారిక ప్రతినిధి రావినూతల శశిధర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 11 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న లవ్ జిహాద్ పై విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికారిక ప్రతినిధి రావినూతల శశిధర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లవ్ జిహాద్ అనే విషక్రీడ విశృంఖలత్వంగా పెరిగిపోతున్నాయన్నారు. హిందూ అమ్మాయిల జీవితాలతో చెలగాటమాడే ఈ విష క్రీడను నిరోధించడంలో ఆదిలాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. స్థానిక ఆదిలాబాదు ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. లవ్ జిహాద్ చేసే వ్యక్తులపై ఉదాసీనంగా వుంటూ, లవ్ జిహాద్ కి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన కూడళ్లు,పార్కులు బస్టాండులు, కాలేజీల వద్ద ఓ వర్గం యువత హిందూ అమ్మాయిలను టార్గెట్ చేస్తోందన్నారు. రోజుకు పదుల సంఖ్యల్లో కేసులు వెలుగుచూస్తున్నాయని అన్నారు. మహిళలను వేధిస్తున్నా, ఇన్ని సంఘటనలు జరుగుతున్నా పోలీసులు ఎవరి పక్షం వహిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాదు జిల్లా లవ్ జిహాద్ లో అగ్ర భాగాన వుందన్నారు. లవ్ జిహాద్ విషయంలో జిల్లా పోలీసు యంత్రాంగం వైఫల్యాలను రాష్ట్ర డీజీపీ దృష్టికి తీసుకెళ్తానని ప్రకటించారు.. ఈ కార్యక్రమంలో... ఈరోజు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్ష్ నానందుల రాజ్‌కుమార్, శ్రీరామ్ శర్మ ధర్మప్రసర్ప్రముక్,రాజుల్వార్ దత్తు సత్సంగ్ ప్రముఖ్,బండారి సంతోషం తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల తరువాత సిజేరియన్ డెలివరీ హస్పిటల్ లో సౌకర్యాలు కల్పన అదనపు కలెక్టర్ ప్రత్యేక చోరవతో ఏర్పాట్లు



నేలకొండపల్లి ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) :పదేళ్ల తరువాత స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సిజేరియన్ డెలివరీ చేశారు. గత కొంత కాలంగా హస్పిటల్ లో కనీస సౌకర్యాలు లేకపోవటంతో సిజేరియన్ డెలివరీ లు చేపట్టలేదు. ఇటీవల జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ ప్రత్యేక చొరవ తీసుకుని కలెక్టర్ ఆదేశాలు మేరకు ఆపరేషన్ గది లో అధునిక వసతులకు నిధులు మంజూరు చేయించారు. అంతే కాకుండా పలుమార్లు పర్యటించి ప్రత్యేక శ్రద్ధ తో పనులు చేయించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో సౌకర్యాలు కల్పించారు. శనివారం డాక్టర్ మంగళ, డాక్టర్ కె.రాజేష్ లు సిజేరియన్ డెలివరీ చేశారు. దానావాయిగూడెం కు చెందిన చందన కు ఒలిగో హైడ్రామ్నియోస్ బిడ్డ మెడకు నాడి చుట్టుకుని ప్రసవం ఇబ్బంది కలగింది. దీంతో సిజేరియన్ డెలివరీ చేశారు. స్పైనల్ అనస్తీషియా కింద ఎలక్టివ్ ఎల్ఎస్సీఎస్ తో పాటు బీటీ చేశారు. తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యాధికారిణి డాక్టర్.మంగళ తెలిపారు. సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ కవిత, ప్రశాంతి లు సిజేరియన్ కు సహకరించారు. పదేళ్ల తరువాత సీహెచ్సీ లో సిజేరియన్ డెలివరీ చేశారు. ఇక నుంచి ఈ సిజేరియన్ డెలివరీలు చేసేందుకు సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు.

# హౌసింగ్ బోర్డ్ కాలనీలో మురుగు సమస్యకు చెక్




చేవెళ్ల,ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర):ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలు వెంటనే పరిష్కరించడమే మా లక్ష్యం అని చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో మల్కాపూర్‌కు వెళ్లే మార్గంలో గత కొంతకాలంగా తీవ్రంగా ఇబ్బంది కలిగించిన మురుగునీటి సమస్యను అధికారులు పూర్తిగా నివారించారు. రోడ్లపైకి మురుగునీరు చేరడంతో కాలనీవాసులు ఎదుర్కొన్న కష్టాలను గుర్తించిన చైర్పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి, వార్డు కౌన్సిలర్ అతెల్లి మనిషాఅనంతరెడ్డి సమన్వయంతో చర్యలు చేపట్టారు. శనివారం పాడైపోయిన పైపులను తొలగించి, కొత్త అంతర్గత మురుగునీటి పైపులైన్‌ను అమలు చేయించారు. దీని ఫలితంగా నెలల తరబడి కొనసాగిన సమస్య పూర్తిగా తొలగి ప్రజలకు ఉపశమనం కలిగింది. సమస్య పరిష్కారంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు బండారు శైలజఆగిరెడ్డి, ముడవత్ కృష్ణా నాయక్, బీజేపీ నాయకులు వైభవ్ రెడ్డి, అశోక్, శ్రీకాంత్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, గణేష్, జై సింహ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ అశోక్, కాలనీవాసులు సాయికిరణ్, అంజన్, వడ్డేగని తదితరులు పాల్గొన్నారు.

# సత్య శోధక్ సమాజ్ స్థాపనతో చరిత్ర సృష్టించిన పూలే

చేవెళ్ల,ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర): సామాజిక సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని బీజేపీ నాయకుడు పత్తి సత్యనారాయణ అన్నారు. శనివారం చేవెళ్లలోని ఆయన విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పత్తి సత్యనారాయణ మాట్లాడుతూ... జ్యోతిరావు పూలే స్త్రీ విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. దళితుల సామాజిక స్థితిగతులు మారాలని ఆయన నిరంతరం పోరాడారని పేర్కొన్నారు. సమానత్వ సమాజం కోసం 1873లో సత్యశోధక్ సమాజ్ స్థాపించడం ఆయన గొప్ప కృషి అని చెప్పారు. నేటి తరానికి పూలే ఆశయాలు ఆదర్శంగా నిలవాలని సూచించారు. వారి బాటలో నడిస్తే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో సామ విఠల్ రెడ్డి, కరికే రవీందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఉదయ్ కిరణ్

జన్నారం, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) : జన్నారం ఎస్ గా ఉదయ్ కిరణ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్క డ పని చేసిన ఎస్ఐ అనూష బదిలీ కావడంతో ఉ న్నత అధికారులు ఉదయ్ కిరణ్ ను ఇక్కడ నియ మించడంతో శనివారంరోజున ఆయన స్థానిక పో లీస్ స్టేషన్లలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సం దర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు



స్వాగతం ప లికి పులా బొకేను అందజేసి శు భాకాంక్షలు తెలి యజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూశాంతి భద్రతలు కాపాడటానికి కట్టుబడి పని చేస్తా నని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారిసమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పా ల్గొన్నారు.

# సొంతిటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం

**- మేయర్ ధరణి మధుకర్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11,(విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లపథకం ద్వారా ప్రతి పేదవాడికి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం అని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ అన్నారు. శనివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38 వ డివిజన్ లో లబ్ధి దారులైన కామెర స్నిగ్ధ కిరణ్ కుమార్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ళు గృహ ప్రవేశ మహోత్సవానికి డిప్యుటీ మేయర్ సల్ల రమ్య మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మధుకర్, డిప్యుటీ మేయర్ సల్ల రమ్య మహేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కార్పొరేషన్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. కార్పొరేషన్ లోని 60 డివిజన్ లలో అభివృద్దే లక్ష్యంగా పాలక వర్గం పనిచేస్తుందన్నారు. కాగా లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 38 వ డివిజన్ కార్పొరేటర్ పుదరి విజయ రాణి,39 వ డివిజన్ కార్పొరేటర్ పుదరి సునీత ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పుదరి తిరుపతి,హౌసింగ్ బోర్డు అధికారులు, కాంగ్రెస్ పార్టీనాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళి

**- ఆది పత్య కులాలకు దీటుగా అణగారిన కులాలకు విద్యను పంచిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలేకి దక్కింది.**

**- వేల్పుల నరసింహారావు.**



జూలూరుపాడు ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల కేంద్రం వైరా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేల్పుల నరసింహారావు అధ్యక్షత మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓ బీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు హాజరై మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించినారు తదనంతరం ఈ కార్యక్రమాన్ని ఉ దేశించే వారు మాట్లాడుతూ 1827లో మహారాష్ట్రలోని సతార జిల్లాలో తండ్రి గోవిందు తల్లి చిమ్న బాయి దంపతులకు పూలే జన్మించారని తన ప్రాథమిక విద్యలో ఎన్ని అవ తరాలు ఎదురైన ఆనాడు శూద్ర కులస్తులకు కులవృత్తులే తప్ప చదువుకోరాదనే నియమాలు ఉన్న తండ్రిని ఒప్పించి చదువుకున్నారని తన చిన్నతనంలోనే సావిత్రిబాయి పూలే ని పెళ్లి చేసుకుని వారికి సైతం చదువు నేర్పించి ఆనాటి మత చాందస్తవాదం "మనస్మృతి" బ్రాహ్మణ పెత్తనం మహిళలు శూద్రులు చదువుకోరాదు అనే గీటురాయిని బద్దలు కొట్టి తను తన శ్రీమతి అయిన సావిత్రిబాయి పూలే గారిచే 1840 కే 10 నుండి 15 పాఠశాలను నడిపించి అనగారిన కులాల పిల్లలకు మరియు మహిళలకు చదువును నేర్పే కార్యక్రమం చేశారని తన జీవిత పర్యంతం సమాజ హితం కోసం సమాజంలో అన్ని కులాలకు సమానత్వం కోసం నిమ్న జాతుల అభివృద్ధి కోసం సతీసహగమనానికి వ్యతిరేకిస్తూ ఓ మహోన్నతమైన ఉద్యమాన్ని చేపట్టారని తద్వారా సమాజంలో తనను, తన కుటుంబాన్ని ఈ బ్రాహ్మణ సమాజం ఎన్ని ఇబ్బందుల పాలు గురిచేసిన తను ఎంచుకున్న మంచి లక్షశే వైపు సమాజ మార్పు కొరకు జీవిత పర్యంతం పరితపించారని అటువంటి మహోన్నతమైన వ్యక్తి ఆశయాలను మనమందరం ముందుకు తీసుకువెళ్లటమే పూలే కిచ్చే అసలైన నివలీ అనీ అల్లాడి నరసింహారావు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, లచ్చు నాయక్, దుద్దుకూరు సుమంత్, రజక సంఘం నాయకులు ముదిగొండ వెంకటప్పయ్య, ఆర్కే నాయుడు, కొమ్మిండ్ని నాగేశ్వరరావు పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# ఆత్మకూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర) ఆత్మకూర్ మండలం లో పలు గ్రామాలల్లో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. అలాగే ఆత్మకూరు మండలంలోని రాయపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్వేపల్లి గ్రామంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, మొట్టమొదటిసారిగా బునాది కాల్వ పారుతుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిమ్మాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం నిర్వహించి, మహిళా భవనానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సిద్దాపురం గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు మరియు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. లింగరాజుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పల్లెర్ల గ్రామంలో మహిళా భవనం, సీసీ రోడ్డు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం మరియు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి సర్పంచ్ కోసన లక్ష్మి కిష్టయ్య సోలిపురం ఎల్లారెడ్డి తండ మంజుల నర్సింహా గౌడ్ మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య జిల్లాల శేఖర్ రెడ్డి,బత్తిని ఉప్పలయ్య ముద్దసాని సిద్ధులు జన్నాయి కోడె నగేష్ వివిధ గ్రామాల సర్పంచులుజిల్లా నాయకులు,మండల నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాణానికి కృషి చేసిన మహనీయులు జ్యోతిబా పూలే

**- జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : సమసమాజ నిర్మాణానికి కృషి చేసిన మహనీయులు జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలోని గ్రీన్ బెల్ట్ ప్రాంగణంలోని జ్యోతిబా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో అయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మేయర్ గుమ్మాల మమత తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .మహాత్మా జ్యోతిబా పూలే జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మా జ్యోతిబా పూలే సమసమాజ నిర్మాణానికి కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని, ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమానికి బీజం నాటిన సామాజిక విప్లవ యోధుడని, ఆయన చూపిన దారిలో మనమందరం నడవాలని, ఆయన ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. మేయర్ జి మమత మాట్లాడుతూ జ్యోతిబా పూలే సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపేందుకు, లింగవివక్షను నిర్మూలించి మహిళల చదువుకు బీజం వేసిన గొప్ప సామాజిక వేత్త అని కొనియాడారు. ఆయన చూపిన దారిలో మనమందరం నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ని సంస్కరణలు తెచ్చినా నేటికి సమాజంలో అక్కడక్కడ కుల వివక్ష, లింగ వివక్ష కనిపిస్తుందని, వాటిని నిర్మూలించడానికి మనమందరం కలిసి పనిచేయాలని, జ్యోతిబా పూలే కలలుగన్న సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, బి.సి కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసిన నూతన పాలకవర్గం



లింగాల గణపురం ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని మందేని గూడెం గ్రామం నుంచి మీూా కడియం శ్రీహరిని తన నివాసంలో, మందొనిగూడెం చుక్కలోనిగూడెం గ్రామ సర్ంచ్ మాధవి మల్లేష్ , ఉపసర్పంచ్ చిక్కుడు ఆరోగ్య వెంకటేష్ మరియు వార్డ్ సభ్యులు పూర్మ భాస్కర్, సోమనబోయిన యదలక్ష్మి వెంకటేష్,బొల్ల రేణుక యాదగిరి, మంద శ్రీకాంత్,మంద సత్యలక్ష్మి సత్యనారాయణ, దేవరబోయిన నరేష్, గ్రామపంచాయతీ పాలకవర్గం అందరూ కలిసి గ్రామ సమస్యలు, అభివృద్ధి పనులకు మెమొరాండం ఇచ్చి తెలియజేయడం జరిగింది, దీనికి మీూా సానుకూలంగా స్పందించి తన వంతు సాయం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది... ఎంఎల్ఏ కి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# యూరియా పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఎరువుల సరఫరాను పారదర్శకంగా నిర్వహించి "యూరియా బుకింగ్ యాప్" ద్వారా యూరియా పంపిణీ కొనసాగించాలని వ్యవసాయ అధికారులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ ఆదేశించారు. గత యాసంగి 2025 సీజన్‌లో జిల్లాలో 90,271 మంది రైతులు ఈ యాప్ ద్వారా 4,28,036 యూరియా బస్తాలను కొనుగోలు చేయడం జరిగింది. రాబోయే ఖరీఫ్ 2026 సీజన్‌లో కూడా ఈ యాప్ ద్వారా యూరియా పంపిణీ కొనసాగించబడుతుందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు తమ మొబైల్ నంబర్‌ను అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించబడింది. మొబైల్ నంబర్ మార్పు కోరుకునే రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి (AEO)ను సంప్రదించి తమ మొబైల్ నంబర్‌ను అప్డేట్ చేసుకోవచ్చు అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న అందరూ ADAలు, MAOలు మరియు AEOలు రైతులకు విస్తృత ప్రచారం నిర్వహించి, 20-04-2026 లోపు వారి పరిధిలో ఉన్న రైతుల మొబైల్ నంబర్ అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు. రైతులు యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు పొందాలంటే, ప్రస్తుత మొబైల్ నంబర్ తప్పనిసరిగా యూరియా యాప్ లో నమోదు అయి ఉండాలి. మొబైల్ నంబర్ అప్డేషన్‌కు చివరి తేదీ 20-04-2026 గా నిర్ణయించబడింది. కాబట్టి, అందరూ రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమ మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవలసిందిగా సూచించారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు



లింగాల గణపురం ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కళ్లెం గ్రామంలో సమసమాజ నిర్మాణం కోసం, సమానత్వం కోసం,సామాజిక న్యాయం కోసం,మహిళల విద్య కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు నక్కీర్త మహేష్,బాల్నే శేఖర్ ఆధ్వర్యంలో మన గ్రామం అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ శోభ చంద్రమౌళి,ఉప సర్పంచ్ ఆరె సంపత్ , వివిధ యువజన సంఘాల అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు,యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూలే కి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అందరూ ఆ మహనీయుని సేవలు మరువలేనివి,మనం అందరం ఆ మహనీయులు పోరాటాలను ప్రజలకు తెలియజేస్తూ మన కళ్లెం గ్రామం అందరి మహనీయుల విగ్రహాలు పెట్టి భావి తరాలకు మన గ్రామ ఐక్యమైత్య చరిత్రను అందించాలని మాట్లాడటం జరిగింది.

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్లకు న్యాయం చేయాలి

**- ఐ ఎన్ టి యు సి విజ్ఞప్తి**



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 12(విజన్ ఆంధ్ర) : సింగరేణి సంస్థలో 2005 సంవత్సరం నుండి ప్రైవేట్ సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తూ, 2014 నుండి ఇప్పటివరకు సూపర్వైజర్లుగా సేవలందిస్తున్న సిబ్బందిని అకస్మాత్తుగా తొలగించే నిర్ణయం అన్యాయమని ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ పేర్కొన్నారు. ఇటీవల పాత సెక్యూరిటీ ఏజెన్సీ కాంట్రాక్ట్ 06-04-2026న ముగియగా, కొత్త టెండర్ హైదరాబాద్‌కు చెందిన ఏజెన్సీకి దక్కింది. అయితే, కొత్త కాంట్రాక్టర్ ప్రస్తుత సూపర్వైజర్ల స్థానంలో ఎక్స్-సర్వీస్ మెన్‌ను నియమించాలని భావించడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్లు మరియు యాక్టింగ్ సూపర్వైజర్లు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. సింగరేణి కార్మికుల పిల్లలు డిపెండెంట్ ఉద్యోగాలు రాకపోవడంతో ఈ విభాగంలో పనిచేస్తున్నారని, ఇప్పటివరకు ఐదు టెండర్లు మారినా వారినే కొనసాగించడం జరిగిందని గుర్తుచేశారు. గతంలో సింగరేణి కంపెనీ సెక్యూరిటీ విభాగంలో ఎక్స్ సర్వీస్ మెన్ నియామకాలు ఉండేవని, కానీ ఆ విధానం వల్ల స్థానిక కార్మికుల పిల్లలకు అన్యాయం జరుగుతుందని గుర్తించి ఆ విధానాన్ని రద్దు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతం కంపెనీలోనే ఎక్స్ సర్వీస్ మెన్ నియామకాలు లేని పరిస్థితిలో, ప్రైవేట్ సెక్యూరిటీలో వారికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల స్థానికులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. సుదీర్ఘ అనుభవం కలిగిన ప్రస్తుత సూపర్వైజర్లను కొనసాగించాలని, కొత్త నిర్ణయాన్ని పునరాలోచించాలని సింగరేణి అధికారులను కోరారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ దృష్టికి కూడా తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎలా కొనసాగించారో అదే విధంగా ప్రస్తుత సూపర్వైజర్లను కొనసాగించేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# డిఫెన్స్ డ్రైవింగ్ పాటిస్తే, రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



నారాయణపేట ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) : రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతి వాహనదారు తప్పనిసరిగా డిఫెన్స్ డ్రైవింగ్ విధానాన్ని అలవాటు చేసుకోవాలని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిఫెన్స్ డ్రైవింగ్ అంటే మన తప్పు కాకపోయినా ఇతరుల తప్పులను ముందుగానే అంచనా వేసి జాగ్రత్తగా వాహనం నడపడం రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఇది చాలా ముఖ్యమైన నైపుణ్యమని ఇది ప్రతి డ్రైవర్ కలిగి ఉండాలని తెలిపారు. "ఖాతీతీఅజవ-ఖాశ్రీఅజవ" కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వారం రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలలో భాగంగా గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాలు మరియు గ్రామ సభలలో డిఫెన్స్ డ్రైవింగ్ పై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని మరియు కమిటీలు ఏర్పాటు చేసి నిరంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు, అందుకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఎస్పీ తెలిపారు. ఎస్పీ కొన్ని ముఖ్యమైన అంశాలు తెలిపారు. వాహనం నడిపేటప్పుడు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. ముందున్న వాహనంతో సురక్షిత దూరం పాటించాలి వేగాన్ని నియంత్రణలో ఉంచాలి మద్యం సేవించి వాహనం నడపకూడదు మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా డ్రైవింగ్ చేయాలి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువతే ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ స్వీయ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని సూచించారు.

# కళ్యాణలక్ష్మిపథకం ఆడపడుచుల పెళ్లిళ్లకువరం.



ఊట్కూర్, ఏప్రిల్ 11 ( విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం ఆడపడుచుల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి పథకం వరం లాంటిదని తిప్రాస్ పల్లి సర్పంచ్ విజయలక్ష్మి నరసింహఅన్నారు. శనివారం నారాయణపేటజిల్లా ఊట్కూర్ మండలపరిధిలోని త్రిప్రాస్ పల్లిలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు కళ్యాణలక్ష్మిచెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని తల్లిదండ్రులు ఎంతో కష్టపడితమ ఆడపడుచు పెళ్లి చేసి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేరుతో వారికి అండగాఉంటుందనిఅన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో త్రిప్రాస్ పల్లి, బాపూర్ గ్రామాలను అన్ని రంగాల్లోఅభివృద్ధిచేస్తామన్నారు. ప్రజలు బహిరంగ మలమూత్ర విసర్జనకు స్వస్తి పలికి ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదవారికి అందజేసే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు భగవంతు, ఆంజనేయులు, శంకర్ సత్యనారాయణ, సుదర్శన్, నర్సిములు, ఉషప్ప తదితరులు పాల్గొన్నారు.

# పల్లవి మోడల్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11,(విజన్ ఆంధ్ర) : విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే అన్ని అంశాలపై అవగాహన పెంపొందించాలని పల్లవి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మల్లిక అన్నారు. పట్టణం లోని పల్లవి మోడల్ స్కూల్ లో శనివారం గ్రాడ్యుయేషన్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పల్లవి స్కూల్ లో ప్రతి సంవత్సరం యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేసి, పై తరగతిలో ప్రవేశం కల్పిస్తున్నామని




తెలిపారు. గ్రాడ్యుయేషన్ దినోతవ్స వేడుకలతో విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తి పెరుగుతందని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు హేమలత, త్రివేణి, సురేఖ, సుష్మ విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరిమాతకుంభోత్సవ కరపత్రాలు విడుదల



నారాయణపేట, ఏప్రిల్ 11 ( విజన్ ఆంధ్ర) : నారాయణపేట మండల పరిధిలోనిజాజాపూర్ గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవాలయం దేవాంగ సమాజం ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం శ్రీ చౌడేశ్వరి మాతకు కుంభోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం నిర్వాకులు కరపత్రాలు విడుదలచేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 26 ఆదివారం నూతన మహాగణపతి ప్రతిష్టాపన 27 న సోమవారం సామూహిక కుంకుమార్చన, కలశ ఊరేగింపు క 28న మంగళవారం కుంభోత్సవ కార్యక్రమం పురందరులచే విశేష కార్యక్రమం అన్న ప్రసాద వితరణ భజన జాగరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వేడుకలకుదేవాంగ సమాజం సభ్యులుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి కృపాకటాక్షములకు పాత్రులు కావాలని కోరారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలో కన్నుల పండుగగా జిఫెయిర్



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ( విజన్ ఆంధ్ర ) : వరంగల్ నగరంలోని హంటర్ రోడ్ లో ఉన్న గ్రీన్ వుడ్ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులలోని సామర్థ్యాన్ని వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా నిర్వహించిన జి ఫెయిర్ విద్యార్థులనే కాకుండా తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది. దీనిలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సబ్జెక్టులకు, వివిధ అంశాలకు సంబంధించిన ఎగ్జిబిట్స్, చాట్స్, విద్యార్థులు వివరించిన విధానం వారిలో దాగివున్న సృజనాత్మకతను చాటి చెప్పాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల డైరెక్టర్ డాక్టర్.జి.భరద్వాజ నాయుడుగారు మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో గ్రీన్ వుడ్ పాఠశాల ముందు ఉంటుందని తెలియజేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జి. ఎం. ప్రభుకుమార్ , చల్లాజాహ్నవి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజులా దేవి , ఉప ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ , డీన్ రవీందర్ , ఏ సి ఓ రాజేశ్వరి , ఏవో. మురళి , హెచ్. ఆర్. వాసు , మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఔషధ నియంత్రణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



కొమురం భీం జిల్లా అసిఫాబాద్ పట్టణంలో ఔషధ నియంత్రణ మరియు నియంత్రణ వ్యవస్థ బలోపేత దినోత్సవం మరియు 99 రోజుల ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా అవగాహన సదస్సు సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మొదటగా డ్రాగ్ ఇన్స్పెక్టర్ అశ్విని గారి ఆధ్వర్యంలో జిల్లా ఫార్మాసిస్ట్ లు మరియు మెడికల్ షాప్ యజమానులు పెద్ద మొత్తాము లో ర్యాలీ నిర్వహించారు. స్థానిక వావీ గార్డెన్ లో డ్రాగ్ ఇన్స్పెక్టర్ అశ్విని గారి అధ్యక్ష జరిగిన కార్యక్రమనికి జిల్లా వైద్యాధికారి సీతారాం,ఐషీ భాస్కర్ , EAGLE team member రమేష్ తదితరులు పాల్గొని ఈ సందర్భంగా జిల్లాలోని కెమిస్ట్లు మరియు ప్రముఖులకు తెలంగాణ ప్రభుత్వం ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ అధికారులు, అలాగే జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి, కల్తీ కల్లు వంటి నిషేధిత పదార్థాలపై నియంత్రణ అవసరాన్ని వివరించారు. అలాగే ఔషధాల సరైన వినియోగం, షెడ్యూల్డ్ డ్రగ్స్‌కు సంబంధించిన నిబంధనలు గురించి అవగాహన కల్పించారు. జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గారు మాట్లాడుతూ, వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపుల్లో ఎలాంటి మందులు విక్రయించరాదని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# పూలే జయంతి సందర్బంగా కుర్రోళ్ళ చంద్రయ్య ముదిరాజ్ కు ఘన సన్మానం



హైదరాబాద్, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర) : గత 25 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకించి రంగారెడ్డి జిల్లాలో మహేశ్వరం మండలంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి, నిరుపేదలకు విద్యార్థులకు, విద్యాపరంగా సహకారాలు అందిస్తున్న ముదిరాజ్ మహాసభ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, టిఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ కు జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రవీంద్ర భారతిలో మాజీ ఎంపీ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, మాజీ స్పీకర్ సి.హెచ్.మధుసూదన చారి, మాజీ డిజిపి, ఆలిండియా బహుజన పార్టీ కన్వీనర్ ఐపీఎస్ రిటైర్డ్ అధికారి పూర్ణచందర్ రావు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బి.బాలగౌడ్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ తదితరులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అంబయ్య యాదవ్, సర్వగంటి ఆనందం, మునగపాటి నవీన్, సుధీర్ గౌడ్, బూడిద మహేందర్ రెడ్డి, మోదీన విజయ్ కుమార్ కటికం శ్రీహరి, రాశుల రమేష్, జే.రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




భూపాలపల్లి జిల్లా 11 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) : సమాజంలో సమానత్వం స్థాపనకు, విద్యా విస్తరణకు అపార కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి బా పూలే అని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయంలో మహాత్మా జ్యోతి బా పూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మహాత్మా జ్యోతి బా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ప్రతి ఒక్కరూ ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి ఇందిర, బీసీ సంఘాల ప్రతినిధులు సత్యనారాయణ, తిరుమల చారి, భద్రయ్య, సంపత్, సతీష్, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి "మహాత్మ జ్యోతిబాపూలే"

**- జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి**



విజన్ ఆంధ్ర ఆసిఫాబాద్ ఏప్రిల్ 11, 2026: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి "మహాత్మ జ్యోతిబాపూలే" అని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిబాపులే 200వ,జయంతి వేడుకలకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కామ్డే అనిల్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ లతో పాటు కలిసి హాజరై జ్యోతిబాపులే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ బలహీన వర్గాల కోసం మహిళ విద్యాభ్యాసం కోసం మహాత్మ జ్యోతిబాపూలే విశిష్ట సేవలు అందించారని, విద్య ద్వారా మహిళలు, నిమ్న కులాల వారికి సాధికారత కల్పించడానికి, కుల వివక్షను నిర్మూలించడానికి కృషి చేశారని తెలిపారు. సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా చేసిన పోరాటం, సత్యశోధక్ సమాజ్ స్థాపనను గౌరవిస్తూ మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సంఘసంస్కర్తగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా అనేక కార్యక్రమాలు చేపట్టారని, మహాత్మ జ్యోతిబాపూలే చూపిన బాట అనుసరించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మహనీయుల ఆశయ సిద్ధాంతాలను ఆచరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగిద్దాం

**- డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**



మహబూబ్ నగర్ రూరల్ ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : భావిభారత తరానికి విద్యాప్రధాత మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయాలను కొనసాగిద్దామని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి సంజీవ్ ముదిరాజ్, ఇతర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా స్థానిక పద్మావతీకాలనీలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేశారు. డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ. జ్యోతిరావుపూలే విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. అంటరాని తనం నిర్మూలన, కులవివక్షత, మహిళ విద్యకు కృషి చేసిన జ్యోతిబాపూలే మహనీయుడని అన్నారు. ఇంట్లో ఒక్క మహిళ చదువుకుంటే ఆ ఇంట్లో మొత్తం విద్యావంతులు అవుతారని నమ్మిన వ్యక్తి పూలే అని అన్నారు. తెలంగాణాలో రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, డిసిసి ఉపాధ్యక్షులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, అధికార ప్రతినిధి కంచిమి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాములుయాదవ్, నాయకులు సుభాష్ ఖత్రి, గంజి ఆంజనేయులు, గోనెల శ్రీనివాసులు, పీర్ సాదిక్, రవికుమార్, ఎండి.తాహెర్, ఉమేర్ కొత్వాల్, బండి మల్లేష్ చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా ఎస్పీ డి.జానకి**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం , ట్రాఫిక్ నియమాల పట్ల ప్రజల్లో బాధ్యత ,దుష్ప్రభావాన్ని తగ్గించే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 13 నుండి 18 వరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా చేపట్టబడుతుంది. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత, డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు మరియు సాధారణ ప్రజలకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా: ట్రాఫిక్ నియమాలు పాటించడం యొక్క ప్రాముఖ్యత వివరించబడుతుంది హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం పై అవగాహన కల్పించబడుతుంది మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై హెచ్చరికలు ఇవ్వబడుతుంది డిఫెన్సివ్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లపై చైతన్యం కల్పించబడుతుంది స్కూల్స్, కాలేజీలు, ప్రధాన కూడళ్ళలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడతాయని జిల్లా ఎస్పీ అన్నారు, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలను మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలరని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అందువల్ల జిల్లా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ "అరైవ్ అలైవ్" లక్ష్యాన్ని సాధించడంలో సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సమాజ సంస్కరణకు మార్గదర్శకుడు మహాత్మ జ్యోతిరావు పూలే

**- మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడు జ్యోతిబా పూలే**


**- జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ డి.జానకి**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : సమాజ సంస్కరణకు జ్యోతిబా పూలే మార్గదర్శకుడని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు.శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొని మహాత్మ పూలే సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడని తెలిపారు. కుల వివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన నిరంతరం పోరాడారని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల సాధికారత కోసం ఆయన చేసిన కృషి అపారమని ఎస్పీ తెలిపారు. ఆ కాలంలో మహిళలకు విద్య అనేది అందుబాటులో లేకపోయినప్పటికీ, మహిళలు చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని విశ్వసించిన మహాత్మ పూలే గారు, తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించడం ద్వారా చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. అలాగే బాల్యవివాహాలు, స్త్రీలపై అన్యాయం, అణచివేతలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ మహిళలకు సమాన హక్కులు కల్పించాలని ఆయన చేసిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మహిళా విద్య, స్వాభిమానం, సమానత్వం అనే విలువలు ప్రతి ఒక్కరూ పాటించాల్సినవని సూచించారు. ప్రజలకు సేవ చేయడం పోలీసు శాఖ ప్రధాన కర్తవ్యమని, మహాత్మ పూలే ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, న్యాయం పరిరక్షణలో కట్టుబడి పనిచేయాలని ఎస్పీ పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి NB రత్నం, DCRB DSP రమణా రెడ్డి, RI కృష్ణయ్య మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ కుష్బూ గుప్తా

**- క్లాక్ టవర్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు సాగిన ప్రదర్శన**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 విజన్ ఆంధ్ర : మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన (డి.సి.ఏ) శాఖ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్‌నగర్ క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్.పి. డి.జానకితో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం క్లాక్ టవర్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. "ఔషధ నియంత్రణ బలోపేత దినోత్సవం" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల్లో నాణ్యమైన ఔషదాల వినియోగం, అలవాటు కలిగించే మందుల దుర్వినియోగాన్ని నివారించడం, సురక్షితమైన, నాణ్యమైన ఔషధాలను అందించడం, మాదకద్రవ్యాల వ్యసనం వాటి దుష్ప్రభావాల మీద విస్తృత స్థాయిలో అవగాహన కల్పించారు. ర్యాలీలో పోలీస్ శాఖ ఈగల్ టీమ్ అధికారులు, ఔషధ నియంత్రణ శాఖ సిబ్బంది,కెమిస్ట్ లు, మెడికల్, ఫార్మసీ కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులు నినాదాలుఆ చేస్తూ, ప్లే కార్డు లు ప్రదర్శిస్తూ మత్తు పదార్థాల వినియోగం, మాదకద్రవ్యాల వ్యసనం, వాటి దుష్ప్రభావాలు, అలాగే యాంటీబయాటిక్స్‌ను అధికంగా వాడడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.తర్వాత తెలంగాణ చౌరస్తా, శివం కన్వెన్షన్ హాల్ లో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి.వెంకటేశ్వర్లు, జిల్లా ఔషధ నియంత్రణ శాఖ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రీజియనల్ అసిస్టెంట్ డైరెక్టర్ దినేష్ కుమార్,వన్ టౌన్ సి. ఐ.అప్పయ్య, టూ టౌన్ సి. ఐ. ఇజాజ్ అహ్మద్, అధికారులు, పోలీసు శాఖ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు.



జూలూరుపాడు ఏప్రిల్ 12 విజన్ ఆంధ్ర : జూలూరుపాడు గంగారం తండా గ్రామంలో కొర్ర వీర్య నాయక్ లాలి దంపతుల కుమారుడు వసంతరావు వెడ్స్ పల్లవి ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల నాయకులు ఈ కార్యక్రమం లో జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ అనంతారం సర్పంచ్ కొర్రా రమేష్ ఉసికల వెంకటేశ్వర్లు ఉసికల శ్రీనివాస్ మలకం వీరభద్రం తదితరులు ఈ క పాల్గొన్నారు.

# ఖమ్మంలో కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా




ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 11 ( విజన్ ఆంధ్ర ) : ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నందు కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా ను మేయర్ పూనకొల్లు నీరజ ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి రసాయన పదార్థాలు వాడకుండా కార్బైడ్ రహిత మామిడి పండ్ల ను ప్రజలకు అందించడంలో తన వంతు పాత్ర పోషించిన ఉత్తమ రైతు అవార్డు గ్రహీత బాణోత్ లక్ష్మణ్ నాయక్ ను అభినందించారు . గత 14 సంవత్సరాల నుండి తనను ఆదరిస్తున్న ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాలెపు విజయ , ఉద్యాన శాఖ అధికారి అనిత శ్రీ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్ కట్టడి చేసి కాపాడండి.

**- వృధాగా పోతున్న త్రాగునీరు పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం**



జూలూరుపాడు ఏప్రిల్ 12 (విజన్ ఆంధ్ర ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరు పాడు మండలం మచినేని పేటతండా పంచాయతీ లో ప్రధాన రహదారి ప్రక్కనే మిషన్ భగీరథ పైపు లైన్ పగిలి వృధాగా పోతున్న ఎవరు చూడకపోవటమా చూసి పట్టించుకోవడమా త్రాగునీరు పట్టించుకోని యంత్రాంగం, అసలే వేసవి తాపం పైగా నీటి ఎద్దడి తో చాలా గ్రామాలు నీటి సమస్య తో గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు , మంత్రి సీతక్క అధికారుల సమీక్ష కార్యక్రమంలో మిషన్ భగీరథ పైపు లైన్ రిపేర్లు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అదేవిధంగా నీటి ఎద్దడి లేకుండా పరిష్కారం చూపాలని ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులు తెలిపారు,మచినేనిపేట తండాలో వృధాగా పోతున్న మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మతులు చేసి వృధాగా పోతున్న త్రాగునీరు ను కట్టడి చేసి ప్రజలు నిరంతరం కృషి చేసి త్రాగునీరు అందేలా సంబధిత అధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు .

# బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిభా పూలే జయంతి వేడుకలు.



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఎప్రిల్ 11 : పట్టణ కేంద్రంలోని బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర, బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిభా పూలే 200వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఇ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ జోనల్ ఇంచార్జ్ పృథ్వీరాజ్, మాజీ జిల్లా ఇంచార్జ్ సి. కళ్యాణ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ లు మాట్లాడుతూ దేశంలో ఉన్న అసమానతలకు, వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహా నాయకులు పూలే అన్నారు. స్త్రీల చదువుల కోసం ఎంతో కృషి చేసి మహిళలకు పాఠశాలలు, హాస్టల్స్ స్థాపించారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు మరియు ఆధిపత్య వర్గాల్లో ఉన్న స్త్రీల చదువుల కోసం హంటర్ కమిషన్ కు నివేదిక ఇచ్చారనీ గుర్తు చేశారు. అంటరానితనం నిర్మూలన కోసం తన ఇంట్లోనే బావి తవ్వించి – పేదల దాహం తీర్చిన పుణ్య దంపతులు పూలే దంపతులు అన్నారు. ఇ దేశంలో బడుగులకు పూలే దంపతులు చేసిన సేవలకు భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మడుపు నాగేష్, సీనియర్ నాయకులు శ్రీను, శేఖర్, బాలరాజు, తెల్కపల్లి మండల అధ్యక్షులు బాలానాగులు, తాడూర్ మండల అధ్యక్షులు అంజి, బిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతి రావు పూలే..

**- పూలే ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..**
**- సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ కె సీతారామా రావు**



సూర్యాపేట ఏప్రిల్ 11:(విజన్ ఆంధ్ర) : సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ కే సీతారామరావు చెప్పారు. శనివారం జిల్లా కేంద్రంలోని యం.జి. రోడ్డు సర్కిల్ వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతి రావు పూలే 200 వ జయంతి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే. సీతారామా రావుతో మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత కలిసి పాల్గొని, జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సీతారామరావు మాట్లాడుతూ మహనీయుడు జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం గొప్ప గౌరవమని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారని ఉద్బోధించారు. ఆ కాలంలో కుల, మత భేదాలు ఉన్న పరిస్థితుల్లో సామాజిక సంస్కరణలకు పూలే శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. మొదటగా తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి, ఆ తర్వాత ఆమె ద్వారా బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. ఆ రోజుల్లో కుల వివక్ష కారణంగా అనేక వర్గాల ప్రజలను దేవాలయాలు, పాఠశాలల్లోకి అనుమతించని పరిస్థితులను పూలే ధైర్యంగా ఎదిరించి సమాజంలో మార్పు తీసుకువచ్చారని తెలిపారు. అందుకే వారి జయంతిని ఘనంగా జరుపుకుంటున్నా మని అన్నారు. కుల వివక్ష లేకుండా సమాజం అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరూ విద్యను పొందాలని మహాత్మా జ్యోతి రావు పూలే బోధించిన సిద్ధాంతాలని తెలిపారు. ఆ కాలంలోనే మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి అపారమని గుర్తుచేశారు. పేదలకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు వంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా వారి ఆశయాలను మరోసారి స్మరించుకొని, మంచి సమాజ నిర్మాణం కోసం వారు చూపిన మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, ఆర్డిఓ వేణు మాధవరావు, డిఎస్పి ప్రసన్న కుమార్, డిటిడిఓ శంకర్, డిఎంఓ నాగేశ్వర శర్మ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నరసింహులు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి కొల్లి లత, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, టీఎన్జీవోస్ జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, పెరుమాళ్ళ అన్నపూర్ణ, డాక్టర్ కృష్ణ బంటు, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, వసంత సత్యనారాయణ పిల్లే, చల్లమల్ల నరసింహ, వై వెంకటేశ్వర్లు, చింతలపాటి చిన్న శ్రీరాములు, తప్పెట్ల శ్రీరాములు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చల్లమల్ల హస్సేన్, నిద్ర సంపత్, మడిపడిగ సైదులు, కే.వెంకటేశ్వర్లు, బెల్లంకొండ రామ్మూర్తి, శ్రీకాంత్, జీడి బిక్షం, బయ్య మల్లి కార్జున్ , కోట గోపి, యాతాకుల రాజయ్య, పలు వార్డుల కౌన్సిలర్లు,జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, కుల సంఘ నాయకులు, ప్రతినిధులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**- చదువును నమ్ముకుని ఉన్నతంగా ఎదగాలి**
**- కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో) మార్చ్ 11..సమాజ సంఘసంస్కర్త, జ్ఞానమే వికాసమని చెప్పి బాలికల విద్య కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి కలెక్టర్.. డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, నగరం మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లికలెక్టర్లి మాట్లాడారు.ఏప్రిల్ నెలలో మహనీయులు జన్మించారన్నారు.సమాజానికి పూలే అసమాన సేవలు అందించారన్నారు.చదువుతోనే సమాజంలో గుర్తింపు,గౌరవం సాధ్యమని.. చదువును నిర్లక్ష్యం చేయవద్దని యువతకు సూచించారు. ఆ రోజుల్లోనే చదువు గొప్పతనం తెలుసుకొని.బాలికలకు విద్య అందించేందుకు పాఠశాలలు, అనాథల కోసం ఆశ్రమాలు ఏర్పాటు చేసిన మహనీయుడని పేర్కొన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే లిమేడిపల్లి సత్యంలి మాట్లాడుతూ 200 ఏళ్ల కిందటే అన్ని సమస్యలకు చదువే పరిష్కారమని నమ్మి.బాలికల విద్యను ప్రోత్సహించారని గుర్తు చేశారు.అంబేద్కర్ ముగ్గురు గురువుల్లో ఒకరైన పూలే కుల వివక్ష, అంటరానితనం,మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని పేర్కొన్నారు. పూలే స్ఫూర్తితో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సమాజంలో అంతరాలు తగ్గించేందుకు కృషి చేస్తుందని వివరించారు.అందులో భాగంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.సుడా చైర్మన్ లికోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలి మాట్లాడుతూ చదువుతోనే జ్ఞానం లభిస్తుందని.. జ్ఞానంతో మన సమస్యలు మనమే పరిష్కరించుకుని శక్తి వస్తుందని పేర్కొన్నారు.తన భార్య సావిత్రిబాయి కి చదువు చెప్పి ఉపాధ్యాయురాలు చేసిన ఘనత ఆ మహనీయుడి సొంతమని గుర్తు చేశారు లిమేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూలి అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.సామాజిక అడ్డంకులను దాటుకుని బాలికలు చదువుకునేలా పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు.డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.. ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న పూలే.. అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేశాడని వివరించారు.ఈ సందర్భంగా పలువురు పూలే జీవితం గురించి వివరించారు. అనంతరం అంబేద్కర్, పూలే ఆలోచనలపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందులు విక్రయించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11,(విజన్ ఆంధ్ర) : వివిధ వ్యాధుల నియంత్రణకు వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందుల దుకాణాల నిర్వాహకులు మందులు విక్రయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చందన, ఈగల్ ఫోర్స్ సి.ఐ. రవికుమార్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్, సుధాకర్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందుల దుకాణాల నిర్వాహకులు, వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మాత్రమే ప్రజలకు మందులను విక్రయించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, నిష్ణాతులైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రజలు సొంత ఆలోచన ప్రకారం మందులు, సిరప్ లు వినియోగించకూడదని, వైద్యులను సంప్రదించి వారి సూచన మేరకు మందులు వినియోగించాలని తెలిపారు. నార్కోటిక్, నిషేధిత డ్రగ్స్ విక్రయం, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, మందుల విక్రయంలో మందుల దుకాణాల నిర్వాహకులు సమిష్టిగా ఉండాలని, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులను విక్రయించకూడదని తెలిపారు. మందుల షాపుల నిర్వాహకులు సరైన అర్హత, అనుమతి తప్పనిసరిగా కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 7 పడకలతో ఏర్పాటు చేసిన డ్రగ్స్ డి - అడిక్షన్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వేదవ్యాస్, ఆర్.ఎం.ఓ. భీష్మ, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ఈ సెంటర్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఐ.టి.ఐ., ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల విద్యార్థులకు మత్తు పదార్థాలు, మద్యం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, అధ్యాపకులు, తల్లితండ్రులు పిల్లల ప్రవర్తనలో కలిగే మార్పులపై పర్యవేక్షించాలని, ప్రవర్తన మారిన పిల్లలను డి అడిక్షన్ సెంటర్ కు తీసుకురావాలని తెలిపారు. ఈ సెంటర్ నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని, స్వచ్ఛంద సంస్థలు డ్రగ్స్ నియంత్రణపై అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయం అంశాలపై హెల్ప్ లైన్ నంబర్లు 14416, 1908 లలో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో తాము జీవితంలో ఎలాంటి మత్తు పదార్థాలు తీసుకోబోమని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సునీల్ కుమార్, డా. కిరణ్ కుమార్, నర్సింగ్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లిజ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలు ప్రతిష్టించే వరకు పోరాడుతాం

**బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల నిరసన**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మార్చ్ 11,మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం నాయకులు అనుబంధ సంఘాల నాయకులు , కార్పొరేటర్లు , కుల సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు..కరీంనగర్లోని జ్యోతిబాపూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో పూలే జయంతి కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరు పరుశురామ్ గౌడ్ , స్థానిక కార్పొరేటర్లు పడాల అజయ్ , అన్నం లక్ష్మి ప్రకాష్ , చొప్పరి జయశ్రీ , బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి , పొన్నం మొండయ్య , దేశ శిల్పా వేదాద్రి ముఖ్య అతిథిగా విచ్చేసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అని తెలిపారు. చదువు ద్వారానే బీసీలు అభివృద్ధి చెందుతారని ముఖ్యంగా మహిళలు చదువుకోవాలని తన భార్య సావిత్రిబాయి పూలే చదువు నేర్పించి బాలికల పాఠశాలలు ఏర్పాటు చేసిన గొప్ప ఆదర్శమూర్తి అని అన్నారు.ఈ మానవమూర్తుల విగ్రహాలు ప్రతిష్టించాలని అప్పటి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ , మున్సిపల్ కమిషనర్ కృష్ణ భాస్కర్ , బీసీ సంక్షేమ శాఖ అధికారులకు కూడా వినతి పత్రం మరియు నిరసన చేసినా కూడా ఎలాంటి స్పందన లేదు.. పూలే ఆశయాల సాధనకై అన్ని బీసీ సంఘాల నేతలు కుల సంఘాల నేతలు పెద్ద ఎత్తున చేరుకుని జ్యోతిబాపూలే మైదానంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వచ్చే జయంతి , వర్ధంతి నాటికి ఆదర్శ దంపతుల విగ్రహాలు ప్రతిష్టించాలని , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ , బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ , కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, బీసీ సంక్షేమ శాఖ అధికారులకు విన్నవించుకుంటున్నాము.. ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశి పెద్ది శ్రీధర్ రాజు , బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్ , నర్సింగ్ రోజు శ్రీనివాస్ , బీసీ మహిళా సంగం అధ్యక్షురాలు దేవరకొండ సంతోషి లక్ష్మి, గుంటి స్వరూప , మంతెన కిరణ్ , దుప్పట్పల్లి మురళి , మియాపురం రవీంద్ర చారి , కాయతోజి బ్రహ్మచారి , జీఎస్ ఆనంద్ , ఐల ప్రసన్న , జోలాపురంశ్రావణి , పల్ల బోయినతిరుమల , నాగారం పల్లవి , కవిత , జల , గుమ్మడి శ్రీనివాస్ తోపాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి.

**- రిటైర్మెంట్ బెనిఫిట్స్, మెడికల్, ఉద్యోగ భద్రత కల్పించాలి.**
**- ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు.**
**- అరెస్టు చేసిన కార్మికులను తక్షణమే విడుదల చేయాలి.**
**- యాసా నరేష్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి.**




జూలూరుపాడు ఏప్రిల్ 11 ( విజన్ ఆంధ్ర ) : మండల కేంద్రంలో తెల్లవారుజాము విద్యుత్ ఆర్టిజన్ల సమ్మె కొరకు తెలంగాణ నలుమూలల కార్మికులను జూలూరుపాడు మండలంలో ఉదయాన్నే పోలీసులు కే టీ పీ ఎస్ వద్ద జరుగుతున్న సమ్మె సంఘీభావం కు వెళ్లకుండా అరెస్టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాట్లు భాగంగా ఆనాడు కెసిఆర్ ఉద్యమ సమయంలో కార్మికులకు ఇచ్చినటువంటి మాట ప్రకారం వారిని ఆర్టిజన్లుగా గుర్తించారు. కానీ వారిని పర్మినెంట్ ఉద్యోగులుగా వారికి అందాల్సిన బెనిఫిట్స్ ఇతర ఇతర సౌకర్యాలు కల్పించలేదు. కార్మికులకు అందాల్సినటువంటి ఉద్యోగ భద్రత,మెడికల్,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలో 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులు గత ప్రభుత్వం పర్మినెంట్ చేయకుండా ఆర్టిజన్ కార్మికులకు గ్రేడ్ 1 గ్రేడ్ 2 రేట్ 3 గ్రేడ్ 4 అని పెట్టి స్టాండింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్మికులకి రూల్స్ వర్తింపజేయడం జరిగింది విద్యుత్ సంస్థ లో పర్మిట్ కార్మికులకు ఏ పీ ఎస్ ఈ బీ రూల్స్ వర్తింపజేస్తూ ఆర్టిజన్లకి సపరేటుగా సర్వీస్ రూల్స్ ఉండడం వలన ఈ కార్మికుల తీరని అన్యాయం జరిగిందని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులందరి పర్మినెంట్ చేస్తా అని చెప్పి రెండున్నర సంవత్సరాలుగా వస్తున్న ఇంతవరకు పర్మినెంట్ చేయలేదు ఆర్టిజన్ కార్మికులందరూ వాళ్ళ విద్యార్హతను బట్టి డిప్లమా చేసిన వాళ్లకి సబ్ ఇంజనీరు, డిగ్రీ చేసిన వాళ్ళకి జూనియర్ అసిస్టెంట్ ఐ టీ ఐ చేసిన వాళ్ళకి జూనియర్ లైన్మెన్ గా కన్వర్షన్ చేయాలని , ఆర్టిజన్ కార్మికులు చనిపోతే వారి కుటుంబం లో పర్మిట్ ఉద్యోగం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గుర్తింపు సంఘాల కింద ఉన్న ఆర్టిజన్ కార్మికులందరూ ఐక్యంగా దశల వారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యుత్ సంస్థ లో 1600 మంది అన్మాన్ వర్కర్స్ అతి తక్కువ వేతనాలతో పని చేయుచున్నారు వీరందరినీ ఆర్టిజన్ లు గా గుర్తించాలని పీస్ రేట్ కింద పనిచేస్తున్న. బిల్ కలెక్టర్లు, మీటర్ రీడింగ్ కార్మికులు, ఎస్ పీ ఎం కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని పై డిమాండ్లు అన్నీ కూడా యాజమాన్యం పరిష్కరించకపోతే ఏప్రిల్ 8వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరధిక సమ్మెకు పోవడం జరుగుతుందని జేఏసీ నాయకులు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు గార్లపాటి వెంకటి,ఆర్టిజన్ కార్మికులు ఫిరోజ్ శంషాబాద్, బి చంద్రు యు ఈ ఈ యు సీ ఐ టి యు మెదక్ జిల్లా అధ్యక్షుడు. రియాజ్, వెంకటయ్య, ఎం రమేష్, లక్ష్మీనారాయణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




కరీంనగర్ (విజన్ఆంధ్రబ్యూరో) మార్చ్11..కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈనెల 14న నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ చిత్ర మిశ్రా.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, చైర్మన్ కోమటీ రెడ్డి నరేందర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షులు ఎలుక ఆంజనేయులు ,కార్యనిర్వాహక అధ్యక్షులు సుద్దాల లక్ష్మణ్, కాడే శంకర్, దామెర సత్యం, బోలుమల్ల సదానందం, ఈసరి రవికిరణ్, గంటల రేణుక, కొండ్రా స్వరూప, గోసికి అజయ్, గజ్జల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ లో "హ్యాకస్టామ్ -2026" విజయవంతంగా నిర్వహణ




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ( విజన్ ఆంధ్ర ) : కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్, వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ( సిఎస్సి ) విభాగం, కిట్స్ వరంగల్‌లోని సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఐ స్క్వేర్ ఆర్‌ఈ), రుద్ర ఓవర్సీస్ హన్మకొండ వారి ప్రాయోజిత సహకారంతో, బి.టెక్ విద్యార్థుల కోసం హ్యాకస్టామ-2026-ను విజయవంతంగా నిర్వహించిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి 36 జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఏప్రిల్ 11వ తేదీ ఉదయం 9.30 గంటల నుండి ఏప్రిల్ 12వ తేదీ ఉదయం 10.30 గంటల వరకు 24 గంటల పాటు 144 మంది విద్యార్థులు పాల్గొనగా, ఈ కార్యక్రమం వారి సాంకేతిక నైపుణ్యాలు, బృంద స్ఫూర్తి, సృజనాత్మకత మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలను మెరుగుపరచుకోవడానికి ఒక ఉత్తేజకరమైన వేదికను అందించింది అని సగర్వంగా తెలిపారు. ఈ రోజు, కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని కొత్త సెమినార్ హాల్‌లో, ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకతీయవిశ్వవిద్యాలయం వరంగల్, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫ్యాకల్టీ డీన్, ప్రొఫెసర్ మంచాల సదానందం జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కేయూ వరంగల్ ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ ఫ్యాకల్టీ డీన్, ప్రొఫెసర్ మంచాల సదానందం , ఇంజనీరింగ్ విద్యలో ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించాల్సిన ప్రాముఖ్యతతో పాటు, ఆవిష్కరణ మరియు సంకల్ప స్ఫూర్తిని నొక్కి చెప్పారు. మీ ప్రయత్నాలు వాస్తవరూపం దాల్చడానికి, ఏకాగ్రతతో ఉండండి మరియు కొత్త ఆలోచనలకు స్ఫూర్తి పొందండి గౌరవ అతిథి, హైదరాబాద్‌లోని డెలాయిట్ కంపెనీ సీనియర్ స్పెషలిస్ట్ డేటా సైంటిస్ట్ అయిన డాక్టర్ అక్కెం యగంతీశ్వరుడు ప్రకారం, విద్యార్థులు సుస్థిర సాంకేతికతలకు అలవాటు పడాలి. ప్రపంచవ్యాప్తంగా 99% మంది ప్రజలు వస్తువులను వినియోగిస్తుండగా, కేవలం 1% (ఒక శాతం) మంది మాత్రమే వాటిని సృష్టిస్తున్నారు. విద్యార్థుల వైఖరి మరియు నాణ్యమైన పని పరిశ్రమలకు స్ఫూర్తినిస్తున్నాయి. విద్యార్థులలో పోటీ నైపుణ్యాలను పెంపొందించి, వారికి మార్గదర్శకత్వం వహించేందుకు 36 హ్యాకథాన్‌లు నిర్వహించామని సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. నిరంజన్ రెడ్డి తెలిపారు. పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా కిట్స్‌డబ్ల్యు యాజమాన్యం అందించిన మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవాలి. ఈ సందర్భంగా ఐ స్క్వేర్ ఆర్‌ఈ హెడ్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ కె. రాజ నరేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. మా కిట్స్‌డబ్ల్యు బి. టెక్. చివరి సంవత్సరం విద్యార్థులలో ఒకరైన పి. యశ్వంత్ కృష్ణ, ప్రపంచ స్థాయి పోటీలలో 16 హ్యాకథాన్‌లలో వి17000 డాలర్ల విలువైన బహుమతిని గెలుచుకున్నారు. ఇంజనీరింగ్ లో విద్యార్థి దశ నుండి సాంకేతిక పరిశోధనలో ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకొని వాటికి దీటుగా ఇంజనీరింగ్ విద్యార్థులను తీర్చిదిద్దే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయి.

ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు గారు, కోశాధికారి పి.నారాయణరెడ్డి గారు & హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే & కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్ కుమార్ గారు విద్యార్థులను అభినందించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. నిరంజన్ రెడ్డి, కన్వీనర్ డా. సి. శ్రీనివాస్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. ఎన్.సి. సంతోష్ కుమార్ మరియు శ్రీ ఆర్. రాజేష్, మరియు స్టూడెంట్ కోఆర్డినేటర్లు: ఎన్. శశాంక్ దేశాయ్, బి. బిందు శ్రేష్ఠ & బియ్యాల సుజిత్ రావు, కృష్ణ వర్ధన్, సాయి కౌశిక్, కె. విష్ణు, పి. కౌశిక్ కమల్, ఫ్యాకల్టీ, సిబ్బంది, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ & పీఆర్ఓ డా. డి. ప్రభాకరా చారి మరియు 230 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ వినియోగం వల్ల సమాజంపై తీవ్ర ప్రభావం

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 ( విజన్ ఆంధ్ర ) : యువత డ్రగ్స్ వినియోగం వల్ల కుటుంబం, సమాజం పై తీవ్ర మైన ప్రభావం చూపుతుందని,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి నందు అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ కేంద్రాలను ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటు చేసిన డ్రగ్స్ నివారణకార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజం పై కూడా తీవ్రమైన ప్రభావం చూపుతుందని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, యోగ, మెడిటేషన్,విద్య, క్రీడలు సృజనాత్మక కార్యకలాపాలపై దృష్టి సారించాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 13 నుండి 18 వరకు రోడ్డు సేఫ్టీ కార్యక్రమాలు గ్రామ పంచాయతీ,పట్టణ పరిధి లో జరుగుతాయని, యువత డ్రగ్స్ సేవించి డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు జరుగుతాయని, డ్రగ్స్ అక్రమ రవాణా వినియోగంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, డ్రగ్స్ పై టోల్ ఫ్రీ 1908 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై నిశితంగా పర్యవేక్షణ వహించాలని, అనుమానాస్పద చర్యలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముందుగా డ్రగ్స్ పై వ్యాస రచన, క్విజ్, పెయింటింగ్ పోటీలలో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్ పి రాము నాయక్, సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి,తెలంగాణ ఈగల్ ఫోర్స్ రాంబాబు నాయక్,డ్రగ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్,డాక్టర్ . చంద్ర శేఖర్, అబ్దుల్ హఫీజ్, శాంతా బాయి, శంకరమ్మ, మెడికల్ స్టూడెంట్స్, నర్సింగ్ స్టూడెంట్స్,పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాధక ద్రవ్యాలపై ప్రతిజ్ఞ.

నేను మాధక ద్రవ్యాలు శరీరానికి సమాజానికి హానికరమని తెలుసుకున్నాను. నేను ఎప్పటికీ మాధక ద్రవ్యాలను ఉపయోగించను. నా స్నేహితులు, కుటుంబ సభ్యులను కూడా మాధక ద్రవ్యాల నుండి దూరంగా ఉండమని ప్రోత్సహిస్తాను. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరిస్తాను.సమాజంలో మాధక ద్రవ్యాల వినియోగాన్ని నివారించేందుకు నా వంతు సహకారం అందిస్తాను

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





విజన్ ఆంధ్ర బ్యూరో సంగారెడ్డి, (ఏప్రిల్ 11) మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, మహిళా విద్య కోసం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలగాలని ఆశించిన గొప్ప సంస్కర్తగా ఆయనను కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవల వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి పాఠశాలలు, హాస్టళ్లలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి, భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, జిల్లాలో డిగ్రీ, జూనియర్ కళాశాలల బాలికలకు హాస్టల్ వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని అన్నారు. మహిళా విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే సేవలను గుర్తుచేశారు. పూలే దంపతుల స్ఫూర్తితో యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. జిల్లాలో బీసీ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం సి.ఎస్.ఆర్ నిధుల కింద రూ.35 లక్షలతో ట్రంక్ బాక్సులు తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అలాగే రూ.1.52 కోట్ల వ్యయంతో హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. ఎస్ఎస్సి విద్యార్థులకు ఆల్-ఇన్-వన్ గైడ్స్ అందజేసినట్లు, గత సంవత్సరం పదవ తరగతిలో 99.5 శాతం ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా గ్రూప్స్, యూపీఎస్సీ పరీక్షలకు కోచింగ్‌తో పాటు అవసరమైన మెటీరియల్ అందించామని కలెక్టర్ తెలిపారు.బి సి ల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య రక్షణకు ఔషధ నియంత్రణ కీలకం

**- మత్తు ఔషధాల దుర్వినియోగంపై చైతన్య ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**





హనుమకొండ, జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 ( విజన్ ఆంధ్ర ) : ప్రజల ఆరోగ్య రక్షణకు ఔషధ నియంత్రణ కీలకమని కలెక్టర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, శనివారం హనుమకొండ కలెక్టరేట్లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఔషధ నియంత్రణ అవగాహన దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఔషధ పరిశీలకుడు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి హాజరయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య, ఈగల్ బృందం పరిశీలకుడు రవీందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీను కలెక్టర్ ప్రారంభించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో ఔషధ విక్రేతలు, ఔషధ నిపుణులు పాల్గొని ప్రజల్లో ఔషధాల వినియోగంపై చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ శరీరం నిర్వీర్యం కాకుండా ఉండాలంటే మోతాదు ప్రకారం, డాక్టర్ సూచనల ప్రకారం మాత్రమే ఔషధాలు వాడాలని అన్నారు. సరైన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీ బయోటిక్స్ వాడకూడదని, దీనివల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ఏర్పడి భవిష్యత్తులో మందులు పనిచేయని స్థితి వస్తుందని నకిలీ మందుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మందుల నాణ్యతను తనిఖీ చేయడానికి ప్యాకింగ్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ లను స్కాన్ చేయాలని సూచించారు. ఏదైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నంబర్: 1800-599-6969 కు సమాచారం ఇవ్వాలని కోరారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. వీటి సరఫరా విక్రయాలపై సమాచారం ఉంటే 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్లో నిర్వహించిన అవగాహన సదస్సులో వక్తలు మాట్లాడుతూ అలవాటు కలిగించే ఔషధాల దుర్వినియోగం, షెడ్యూల్ హెచ్ మరియు హెచ్1 ఔషధాల నియంత్రణ, క్యూ ఆర్ కోడ్ ద్వారా ఔషధాల ధృవీకరణ, యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ నివారణ, లైసెన్స్ ధృవీకరణ వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. తెలంగాణ ఈగల్ బృందం ప్రతినిధులు మత్తు పదార్థాల దుర్వినియోగం మరియు ఇతర దురాలవాట్లపై ప్రజలకు చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఔషధాల సరైన వినియోగం, నిబంధనల పాటింపు మరియు ఆరోగ్య పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాపు యజమానులు, లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మహేశ్వర్ హాస్పిటల్ ఫార్మసిస్ట్ నాగరాజు, ఫార్మసిస్టులు మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 18న తిమ్మాపూర్ ఉప మండలం హిందూ సమ్మేళనం

**- శ్రీ అనంతపద్మనాభ స్వామి ఉత్సవ సమితి పేరిట కమిటీ ఏర్పాటు..**

**- ఆహ్వాన పత్రిక, గోడ ప్రతి ఆవిష్కరణ......**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర) మార్చ్ 11.తిమ్మాపూర్ ఉప మండలం ( అలుగునూరు, మహాత్మ నగర్, తిమ్మాపూర్, పోరండ్ల, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్, నుస్తులాపూర్, కొత్తపల్లి ) గ్రామాల హిందూ సమ్మేళనం ఈనెల 18వ తేదీ, శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు రామకృష్ణ కాలనీ గ్రామపంచాయతీ సుభాష్ నగర్ పరిధిలోగల శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయ ప్రాంగణం , అంగారిక టౌన్ షిప్ వద్ద నిర్వహించనున్నారు. హిందూ సమ్మేళనం నిర్వహణ కోసం శ్రీ అనంత పద్మనాభ స్వామి ఉత్సవ సమితి పేరిట కమిటీని ఏర్పాటు చేశారు. ఉత్సవ సమితి అధ్యక్షులుగా బొంతల కళ్యాణ్ చంద్ర, కార్యదర్శిగా రామగుడు సంపత్, ఉపాధ్యక్షులుగా ఆకు మడుపుల నరేంద్ర స్వరూప్ , వంగల అంజిరెడ్డి , తుర్తి సంతోష్ , అలువాల మనోజ్ , రామిడి మహేందర్ రెడ్డి, కొత్త రాజిరెడ్డి , నాంపల్లి సత్యం , కొమ్మెర రామిరెడ్డి, కోశాధికారిగా దుర్శెటి మురళి, ప్రచార కార్యదర్శిగా కొట్టాల శ్రీనివాస్ , ఉప కార్యదర్శులుగా బట్టు కర్ణాకర్, వేల్పుల నరేష్, జక్కుల కుమారస్వామి , రోడ్డ మహేష్ , , గంగు లక్ష్మణ్, ఓంకార్ , నాంపల్లి రమణ , ఓద్నాల రాములు, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ నేదునూరి ప్రసాద్, కొత్తూరి శ్రీనివాస్, కడార్ల శ్రీనివాస్ , చిందం అంజి , ఈనుగొండ అశోక్ రెడ్డి , ఎడ్ల భూమిరెడ్డి, చింతం శ్రీనివాస్ , సుగుర్తి జగదీశ్వర చారి , గడ్డం అరుణ్ ,శేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులుగా గడప శేఖర్ , వినయ్ , సర్వేష్ , మధు , బాలరాజు ,జాప శ్రీనివాస్ రెడ్డి, వకుకలాభరణం శ్రీధర్ , జక్కుల అనిల్ , కదాల శ్రీను , జంగపల్లి నరసయ్య, దుర్శెట్టి అజయ్ , ఎడ్ల అంజిరెడ్డి, పొన్నాల తిరుపతి, బుట్టి వెంకటేష్ , ఎలుక మురళి , కుంట మల్ల ప్రేమ్ చంద్, కురాకుల స్వామి , ఎడ్ల జోగి రెడ్డి , వేల్పుల రవి , సంతోష్ రెడ్డి, సంపత్ రెడ్డి, సతీష్, వీరేందర్ , రాజేందర్ , లక్ష్మయ్య, కుమారస్వామి, లక్ష్మణ్ , వెల్ది అజయ్ , వెంకట్ , రోడ్డ శ్రీకాంత్, పుప్పాల సురేష్, ఎదలాపురం జగదీశ్వరి, ఆవుల కీర్తి , పొలం మల్లేష్, కొమ్మెర వెంకట్ రెడ్డి , వేల్పుల పద్మ, అలువాల వెంకటేష్ , తరుణ్ , వేణు చరణ్ , సుశాంత్ , ఆదిత్య , సాయికుమార్ , సాయి మణితేజ్ , రోడ్డ అక్షిత్ , సుద్దాల సతీష్, శ్రీకాంత్, ఓద్నాల పూర్ణచందర్, గడ్డం లక్ష్మణ్ , గోలి కృష్ణారెడ్డి , వెల్ది విజయ్ , సారదండ్ల శ్రీనివాస్ రెడ్డి , సిద్ధ చిరంజీవి , ఓదేలు, దీపిక లతోపాటు ప్రత్యేక ఆహ్వానితులుగా 8 గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ చైర్మన్లు , పూజారులతో హిందూ సమ్మేళన పూర్తి కమిటీని శనివారం రోజున ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు మాట్లాడుతూ హిందూ సమాజం నేడు కులం, వర్గాలుగా విడిపోయే పరిస్థితి ఉండకుండా , ఐకమత్యంతో ముందుకు కొనసాగాలనే ఉద్దేశంతో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హిందూ సంస్కృతిని, సాంప్రదాయాన్ని , సనాతన ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సంఘం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పిలుపునిచ్చిన పంచ పరివర్తన్ కార్యక్రమాలు సామాజిక సమరత, మన సంస్కృతి సాంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్ , పౌర నియమావళి లను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ముఖ్యంగా సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా హిందూ సమ్మేళన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈనెల 18 శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు తిమ్మాపూర్ ఉప మండలంలోని 8 గ్రామాల హిందూబంధువులందరూ కుటుంబం తో సహా హాజరై హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# సమానత్వంకై మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి చిరస్మరణీయం

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11,(విజన్ ఆంధ్ర) : సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, సమానత్వం కోసం మహాత్మ జ్యోతిబాపూలే చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, వివిధ శాఖల అధికారులు, బి. సి. సంఘాల ప్రతినిధులతో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, సమానత్వం కోసం మహాత్మ జ్యోతిబాపూలే విశేష కృషి చేశారని తెలిపారు. పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అందించిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం కోసం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ బి.సి. సంఘాల ప్రతినిధులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ**



సూర్యాపేట ఏప్రిల్ 11:(విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు బౌషధ నియంత్రణ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం మాదకద్రవ్యాల నియంత్రణ మరియు నిబంధనల బలోపేత దినోత్సవం యొక్క ర్యాలీని అంబేద్కర్ విగ్రహం, ఖమ్మం క్రాస్ రోడ్ నుండి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా పెండెం వెంట రమణ ప్రారంభించి స్థానిక పద్మశాలి భవన్ వరకు నిర్వహించారు. అనంతరం పద్మశాలి భవన్ లో నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొని ఏప్రిల్ 6 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు జరుపుకొనుచున్న ఆరోగ్య వారంలో ఆరోగ్య అవగాహనా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి సమాజాన్ని ఆరోగ్య విద్యా ప్రేరణ పెంపొందించామని ఆయన అన్నారు. నేడు మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడానికి, అవగాహన పెంచడానికి, నివారణ చర్యలను బలపరచడానికి అన్ని ప్రభుత్వ శాఖలు, సమాజం తమ వంతు కృషి చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అందువల్ల కుటుంబం మరియు సమాజం పై ప్రభావం చూపుతున్నదన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులని, మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.వైద్య చికిత్సలో తన స్వీయ అనుభవంలో జరిగిన విషయం ప్రస్తావిస్తూ 6 సం. బాలుని చేతి వ్రేలు ప్రమాదంలో తెగినప్పుడు తల్లిదండ్రుల సమ్మతి మరియు సమక్షంలో తగినంత మత్తు ఇచ్చి చికిత్స చేయటం జరిగినదని, అయిననూ మత్తులో పిల్లవాడు వున్నప్పుడు తల్లిదండ్రులు బాధకు గురవటం జరిగినదని తెలియజేశారు. ఇటువంటి పరిణామాలు జరిగినప్పుడు వైద్యుల సూచనలు పాటిస్తూ మాత్రమే డ్రగ్స్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిజిఎమ్ సూపరింటెండెంట్ డా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల అభ్యున్నతికి ఎన్నో ఆశలతో ఉన్నత చదువుల కొరకు పట్టణ ప్రాంతాలకు పంపినప్పుడు వారు ఇటువంటి దురాలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నామన్నారు.సూర్యాపేటలో మానసిక వైద్య చికిత్స కేంద్రం నిపుణులచే ఏర్పాటు చేయబడినదని, ఎటువంటి మానిక ఒత్తిడి, సంఘర్షణ వున్న వైద్య నిపుణుల సలహా, సూచనలు పాటించాలన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్ మాట్లాడుతూ వైద్యుని ప్రిస్క్రిప్షన్ లేకుండా ఏ మెడికల్ షాప్ మందులు ఇవ్వరాదని, యాంటీ బయాటిక్స్ వాడకం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వాడాలని, ఈ కార్యక్రమం విజయవంతగా నిర్వహణకు తోడ్పడిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రగ్ టెస్ట్ లో 200 పాజిటివ్ వచ్చాయని, మానసిక,కుటుంబ సమస్యల వలన కొకైన్, తంబాకు, గుట్కా డ్రగ్స్ వాటికి బానిసలవుతున్నారని, విద్యార్థిగా వున్నపుడు డ్రగ్స్ తీసుకుని తమపై కేసులు నమోదై తమ భవిష్యత్తు ఆగమ్యగోచరం చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భముగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి వీటిలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా పెండెం వెంకటరమణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి, సైకియాటిస్ట్ డా వివాసవన్, పట్టణ సి.ఐ వెంకట్, వికాస్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేశ్, డెమొ సంజీవ్ రెడ్డి, జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు యమ ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు పెండెం విజయ్, ఫార్మాసూటికల్స్ అధ్యక్షుడు ముషమ్ హరి, కృష్ణమూర్తి, ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి మరియు ప్రభుత్వ పారామెడికల్ కళాశాల వందన, చందన, తిరుమల, నిర్మల కళాశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 12(విజన్ ఆంధ్ర) జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా,భూభారతి దరఖాస్తులు, ఎస్ఐఆర్ మ్యాపింగ్ మరియు ఇతర భూ సమస్యలపై జిల్లా కలెక్టర్ శనివారం తాసిల్దారులు, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సడలించిన నిబంధనల ఆధారంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంబంధిత దరఖాస్తులపై వెంటనే నోటీసులు జారీ చేసి, వేగవంతమైన చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని తాసిల్దారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను తాసిల్దారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా అన్ని భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, డిలీషన్ ప్రక్రియను కచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా మాత్రమే చేపట్టాలని సూచించారు. మరణించిన వ్యక్తుల పేర్ల తొలగింపు విషయంలో నోటీసులు జారీ చేసి, సరైన ధ్రువీకరణ అనంతరం మాత్రమే చర్యలు తీసుకోవాలని అన్నారు . ఈ ప్రక్రియలో బిఎల్వోలు క్షేత్రస్థాయిలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న పాల్వంచ, దమ్మపేట, కరకగూడెం తదితర మండలాల్లో ఉన్న అటవీ, రెవెన్యూ మరియు ఇతర భూ సమస్యలకు సంబంధించిన సమగ్ర నివేదికలను వెంటనే సిద్ధం చేసి రేపటిలోగా సమర్పించాలని తాసిల్దారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.